స్థాపితము 1925 రిజిష్టర్ నెం. A 92

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 44 : : హైద్రాబాద్, గురువారం 16-2-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

**చైనాతో ఇక చర్చల అవకాశంలేదు: నెహ్రూ**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

సరిహద్దు వివాదంపై ప్రస్తుతం చైనాతో ఇక మంతనాల అవకాశం ఏమీ లేదని ప్రధాని శ్రీ నెహ్రూ యీవేళ లోకసభలో పలు ప్రశ్నలకు జవాబిస్తూ అన్నారు. అంతమాత్రాన సంప్రదింపుల అవకాశం ఇక రాదని కాదని కాని అదెప్పుడు వస్తుందో చెప్పజాలమనీ ఆయన వివరించారు. చానేమి పెకింగ్‌పోయే ప్రశ్నే లేదనీ అలాంటి వదంతి కూడా లేదనీ శ్రీ నెహ్రూ తెలిపారు. రష్యావంటి స్నేహ రాజ్యం ఏదైనా రాజీ ప్రయత్నిస్తున్నదా అన్న ప్రశ్న కాయన పైవిషయాన్నిబట్టి ఏమీ చెప్పజాలమని లోగుట్టు ఎలా ఉందో ఎరుగమనీ అన్నారు.

**"ప్లాట్లగొప్పవేలం"**

హైద్రాబాద్ నగరములోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన "నిక్కడపల్లి" బస్‌స్టాండ్‌కు అనుకొని సిమెంటురోడ్లపై గల వివిధ రకముల ప్లాట్లు 26-2-1961 ఆదివారం ఉ॥ 10-00 గం॥ వేలం వేయబడును. బ్యాంకుల భవనములకు, నివాస వసతి గృహములకు, దుకాణములకు అందమైన బండ్లాల నిర్మాణమునకు తగియున్నవి.

సంప్రదించండి:

ఎస్టేట్ ఆర్డ్ సీర్స్,
స్టేషన్‌రోడ్ - కాచిగూడ, హైద్రాబాద్ (ఆం.ప్ర)
ఫోన్: 34969.

# వచ్చేసంవత్సరపు రైల్వేబడ్జెటులో రు. 8.64 కోట్లు మిగులు

## రైలు ప్రయాణపు ఛార్జీలలో మార్పు ఉండదు

### రైల్వే మంత్రిచే 1961-62వ సంవత్సరపు బడ్జెటు ప్రతిపాదనల సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

రైల్వేమంత్రి శ్రీ జగజీవనరాం 1961-62 వ సంవత్సరపు రైల్వే బడ్జెట్టు ప్రతిపాదిస్తూ, రు. 8.64 కోట్ల రెవిన్యూ మిగులు తేలగలదని అంచనావేశారు.

1960 డిసెంబర్‌లో పార్లమెంటు ఆమోదించిన రైల్వేకన్వెన్షన్ కమిటీ (1960) సిఫార్సుల ప్రకారం జనరల్ రెవిన్యూకుమున పటికంటే ఎక్కువ రేటున డివిడెండు చెల్లింపు, అరుగుదల రిజర్వు నిధికి ఎక్కువ కేటాయింపు జరిగినా, ఇంత రెవిన్యూ మిగులు తేలుతుందని అన్నారు. రాష్ట్రాలకు బదిలీ నిమిత్తం జనరల్ పైనాన్సుకు రైల్వేలు రు. 12.5 కోట్ల నికర మొత్తాన్ని స్థిరముగా చెల్లిస్తాయని, అయితే ప్రయాణీకుల పన్ను స్థానే యీ మొత్తము చెల్లించడం అవుతుందని వీరుతెలిపారు. ప్రయాణీకులపన్ను రైలుప్రయాణపు ఛార్జీలలో కలిపివేయ బడుతుందని ఈ పర్యాటువల్ల వేర్వేరుగా పన్నువసూళ్లు అక్కౌంటింగు చేయవలసిన ఇబ్బంది తప్పుతుందని సూచించారు.

రైలుప్రయాణపు ఛార్జీలనుమార్పు చేయడం గాని, సరుకురవాణా రేట్లను తగ్గించడం గాని, అరుగుదల రైల్వే మంత్రి ప్రకటించారు. కొద్ది మొత్తపు సరుకులపై ప్రస్తుతం విధిస్తున్న ప్రత్యేకపు సర్‌ఛార్జిని 10 శాతంనుంచి 20 శాతానికి పెంచడం జరుగుతుంది. రైలుపై చిన్న మొత్తాలలో సరుకును రవాణా చేయడము చాలా ఖర్చుతోకూడినవిషయం గనుకను, ఇటువంటి సరుకును చేరవేసేటప్పుడు మామూలుకంటే ఎక్కువ జాగ్రత్త వహించవలసి ఉంటుంది గనుకనూ, ఇలాంటి రవాణాలకు నిరుత్సాహపరచాలన్న అభిప్రాయంతోనే ముఖ్యంగా యీ సర్‌ఛార్జిని ఇలా పెంచడం జరిగింది. ఇలాగే ఇకమంచి బొగ్గు రవాణాకు ఛార్జీ వసూలు చేసే కనీసదూరం ఇప్పటివలె 42 కిలోమీటర్లుకాక, 70 కిలోమీటర్లుగా ఉంటుంది ఇంతకంటె తక్కువ దూరాలకు బొగ్గును రవాణా చేయదలచుకున్నప్పుడు, టన్నుకు రు. 4.25 నుంచి రు. 4.98 దాకా కాక కనీసం రు 5.00 వసూలుచేయడంజరుగుతుంది. ఈ రెండు చిన్న మార్పుల మూలంగా కొద్ది దూరపు రవాణాలు రైలు మార్గంనుంచి కొంత వరకు రోడ్డు మార్గానికి మళ్లడం జరుగుతుంది అలా జరగకపోతే కొద్దిపాటి ఆదనపు రెవిన్యూ రైల్వేలకు లభిస్తుంది

### 1961-62వ సంవత్సరపు అంచనాలు

సుమారు 15 మిలియన్ టన్నుల ఆదనపు సరుకును రవాణా చేయవలసి ఉందనీ, (ద్వితీయ ప్రణాళిక అంతం నాటికంటే తృతీయ ప్రణాళిక అంతం నాటికి పెరుగగల మొత్తం సరుకు రవాణాలో అది ఆయిదవ వంతుకంటే కొద్దిగా తక్కువ) వర్తమాన సంవత్సరపు సవరించిన అంచనాలకంటే, ప్రయాణీకుల రవాణాకూడా కొద్దిగా పెరుగుతుందనీ, అనుకుని లెక్కకడితే, ప్రయాణీకుల రవాణా సరుకు రవాణాలమీద 1961-62లో మొత్తం రు. 499 కోట్ల ఆదాయం రాగలదని అంచనా. ప్రయాణీకుల పన్నుస్థానే రాష్ట్రాలకు చెల్లించవలసిన నిర్ణీత మొత్తాన్ని మినహాయిస్తే, మిగిలే మొత్తం ఆదాయం రు. 483.5 కోట్లు; కాగా జరుగుతున్న సంవత్సరపు సవరించిన అంచనాల ప్రకారం యీ పద్దుక్రింద, మిగిలేది రు. 458 కోట్లు మాత్రమే.

1961-62వ సంవత్సరానికి సాధారణ నిర్వహణ వ్యయం రు. 332.53 కోట్లుగా అంచనా వేయబడింది. ఇది 1960-61వ సంవత్సరపు సవరించిన అంచనాకంటే రు. 6.22 కోట్లు అధికం. ఈ క్రింద చెప్పిన కారణాలవల్ల సాధారణ నిర్వహణ వ్యయం పైవిధంగా పెరుగుతుందని అంచనా వేయబడింది: రైల్వేలుసరుకురవాణా విషయంలో వహించనున్న పూచీ మూలముగా రు. 2 కోట్లు ఖర్చుఅవుతుందని అంచనా, బొగ్గుధరల పెరుగుదల, కార్మిక సంక్షేమపు పన్నులో పెరుగుదల మూలముగా ఏడాది మొత్తంమీద మరో రు. 2 కోట్లుఖర్చు అవుతుంది. (ఈ ఆదనపు ఖర్చులు జరుగుతున్న సంవత్సరంలో మట్టుకు కొద్ది కాలానికి మాత్రమే పరిమితం అయినాయి) ఇతర సామగ్రులధరలు కూడా మరొంత పెరుగుతాయని అంచనా.

1960-61లో అరుగుదల రిజర్వు నిధిక్రింద రు. 45 కోట్లు జమకట్టగా 1961-62లో యీ నిధిక్రింద రు. 65 కోట్లు జమకట్టడం జరుగుతుంది. అనగా జనరల్ రెవిన్యూలకు చెల్లించవలసిన డివిడెండు రు. 8.7 కోట్లు పెరగబట్టి 1961-62లో నికరపు మిగులు సుమారు రు 12.5 కోట్లు అయి వుండేది.

డివిడెండు రేటు 4 శాతం నుంచి 4.25 శాతానికి పెరగడం, మూలధనం (కాపిటల్-ఎట్-ఛార్జి)లో పెరుగుదలవల్ల డివిడెండు పై విధంగా అయింది. జనరల్ రెవిన్యూలకు చెల్లించవలసిన డివిడెండు పెరుగుదలనుకూడా లెక్కలోకి తీసుకుంటే, నికరపు మిగులు రు. 8.64 కోట్లు మాత్రమే ఉంటుంది

### 1959-60 అక్కౌంట్లు

1959-60 వ సంవత్సరపు (పూర్తి అయిన కడపటి సంవత్సరపు) అక్కౌంట్లను గురించి ప్రస్తావిస్తూ, ప్రయాణీకులు సరుకు రవాణావల్ల వచ్చిన మొత్తం ఆదాయం ఆసంవత్సరములో రు 422.33 కోట్లు అనీ, ఇది సవరించిన అంచనాకు (రు 422.03 కోట్లు) చాలా దరిదాపుల్లోనే ఉందనిమంత్రి అన్నారు. నికరపు మిగులు రు.20.12 కోట్లు ఇది సవరించిన అంచనా. రు. 14.75 కోట్లుకంటేచాలాఎక్కువ. అయితే నికరపు మిగులు సుమారు రు. 12 కోట్లు అనే భావించడం ఉచితమనీ. పే కమిషను సిఫార్సులక్రింద 1959-60 వ సంవత్సరానికి చెల్లించవలసి వచ్చే బాకీలను 1960-61 లో చెల్లించడం జరుగుతోంది గనుకదానిని కూడా లెక్కలోకి తీసుకుంటే నికరపు మిగులు సుమారు రు. 12 కోట్లు మాత్రమే అవుతుందనీ రైల్వేమంత్రి అన్నారు.

### 1960-61 సం॥పు సవరించిన అంచనాలు

1960-61లో ప్రయాణీకులరవాణా మూలముగావచ్చేఆదాయంసవరించిన అంచనా ప్రకారం 180.97కోట్లుఅనీ బడ్జెటులో ఇది రు. 12.50 కోట్లుగా అంచనా వేయబడిందనీ శ్రీ జగ్జీవన్ రామ్ చెప్పారు. ఇతర "కోచింగు" రాబడులక్రింద సుమారు రు. 2కోట్లు పెరుగుదల కన్పించగలదనీ, చిల్లర రాబడులక్రింద సుమారు రు. 1.33 కోట్లు పెరుగుదల కన్పించగలదనీ, (ముఖ్యంగా డిపార్టుమెంట్ ద్వారా ఏర్పాటుచేసే రైల్వే భోజన వసతులను పెంచడంవల్ల ఇది సంభవించింది) అనుకుంటున్నారు. ఐతేయీరాబడుల పెరుగుదలకు ప్రతిగా, బడ్జెటులో అంచనా వేసినదానికంటే సరుకు రవాణాద్వారా వచ్చిన ఆదాయం బాగా తగ్గిపోవడంతో మొత్తం ఆదాయం అనుకున్నదానికంటే తగ్గిపోయింది. కొందరు కేంద్రప్రభుత్వోద్యోగులు చేసిన సమ్మెవల్లను అనేక ఇతర కారణాలవల్లనూ సరుకు రవాణాద్వారా వచ్చేఆదాయం సుమారు రు. 239.5 కోట్లు మాత్రమేఉంటుంది. 1959-60వ సంవత్సరపు మొత్తంకంటే ఇది రు. 59 కోట్లు మాత్రమే అధికం. బడ్జెటులో యీ పెరుగుదల రు. 41 కోట్లదాకా ఉంటుందని అంచనా వేశారు. ఫలితం ఏమంటే, వర్తమాన సంవత్సరంలో ప్రయాణీకులు, సరుకుల రవాణాద్వారా రు. 464.50 కోట్లు వస్తుందని అనుకున్నది. సవరించిన అంచనాప్రకారం రు. 4.8 కోట్లు మాత్రమే వస్తుంది.

సాధారణనిర్వహణవ్యయం బడ్జెట్‌లో అంచనావేసిన రు.328.90 కోట్లుకంటే, సుమారు ఒక అరకోటి తక్కువగా ఉంటుందని అంచనా. రైలుద్వారా జరిగే రవాణా పరిమాణానికి అనుగుణంగానిర్వహణవ్యయాన్ని పరిమితంచేయడానికి నిరంతరాయంగా కృషిజరుగుతూ వచ్చిందనీ, నిర్వహణవ్యయం తగ్గుదల దీనిఫలితమేననీ బొగ్గుధరలు పెరిగినా, పే కమిషను సిఫార్సులను అమలుజరపడానికి అనుకున్నదానికంటే కొంతఎక్కువఖర్చుతగిలినా, సాధారణనిర్వహణవ్యయంలో యీ పొదుపు సాధించడం జరిగిందనే విషయం గమనార్హమనీ, రైల్వేమంత్రి ఉద్ఘాటించారు. పే కమిషను సిఫార్సులను అమలు జరపడానికి ఖర్చు ఇలా ఎక్కువ ఎందుకు అయిందంటే, 1959 జూలై 1 నుంచి 1959 అక్టోబరు 31 వరకు సిబ్బందికి బాకీపడిన మొత్తాన్ని ప్రావిడెంటుఫండు అక్కౌంటు క్రింద జమకట్టాలని మొదట అనుకున్నారు. గాని తర్వాత నగదు రూపంగానే బాకీలు చెల్లించాలని నిర్ణయించడం జరిగింది. ఆ పెరుగుదలకు ఇది కారణం. నగదు చెల్లింపుల నుండి ప్రావిడెంటుఫండు క్రింద వసూలు చేసిన మొత్తాలపై ప్రభుత్వపు విరాళాల రూపంలో కొంత డబ్బు ఖర్చు అయింది. ఇందువల్ల ఒక పద్దునుంచి మరో పద్దుకు కొంత ఖర్చు బదలాయింపులు జరిగాయి. ఏమైనా బడ్జెటు అంచనాల దృష్ట్యా నిర్వహణవ్యయంలో మొత్తం మీద కొంత పొదుపే జరుగుతుంది.

జరుగుతున్న సంవత్సరంలో రు. 18.48 కోట్లు మిగులు తేలుతుందని బడ్జెటులో మొదట అంచనా వేయగా, యీ మిగులు రు. 14.08 కోట్లు మాత్రమే ఉండగలదని అప్పటి అంచనా. ఇందుకు కారణం బడ్జెటులో సరుకు రవాణా ద్వారా వస్తుందనుకున్న ఆదాయం తీరా రాకపోవడమే.

నికరపు పెట్టుబడి వ్యయం రు 237.48 కోట్లుగా ఉంటుందని సవరించిన అంచనాలు తెలుపుతున్నాయి. ఇది బడ్జెటు గ్రాంటు కంటే రు. 14.87 కోట్లు అధికం. వస్తుసామగ్రుల బట్వాడాలు, ప్రణాళికా పథకాల నిర్వహణ కార్యక్రమంలో మార్పుల దృష్ట్యా యీ అదనపు వ్యయం అవసరం అయింది. ద్వితీయ ప్రణాళిక మొదటి నాలుగేళ్ళలో అయిన వ్యయానికి దీనిని కూడ కలిపేట్టయితే, రైల్వేలందు ప్రణాళికలో కేటాయించిన సొమ్ము అంతా ఇచుమించు పూర్తిగా వినియోగించినట్లే భావించవచ్చును.

### ద్వితీయ ప్రణాళికలో సాధించిన ఆర్థిక ఫలితాలు

ద్వితీయ ప్రణాళికలో సాధించిన ఆర్థికఫలితాల పోకడలను స్థూలముగా సమీక్షిస్తూ, గడచిన 5 ఏళ్ళలో మూలధనం (కాపిటల్ ఎట్ ఛార్జి) రు. 969 కోట్లనుంచి 1,559 కోట్లకు పెరిగిందని మంత్రి అన్నారు. ప్రథమ ప్రణాళిక అంతం నాటికంటే టన్ను మైళ్ళలో చూస్తే రవాణా దాదాపు 50 శాతం పెరిగింది. అంతేకాక సాలుసరి మొత్తం ఆదాయం రు. 316.29 కోట్ల నుండి రు. 468 కోట్లకు పెరిగింది. పోతే, వేతనాలు ఉద్యోగ పరిస్థితుల మెరుగుదల ఫలితంగా సిబ్బందిపై తలసరి వార్షిక వ్యయం కూడా క్రమంగా పెరుగుతోంది ఇది 1955-56లో రు. 1,476 నుండి 1959-60లో రు. 1,660కి పెరిగింది. జరుగుతున్నసంవత్సరంలో రు.1,880కి పెరగగలదని అంచనా.

బొగ్గు ఇతరసామగ్రులధరలుకూడా క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. 1938-39 నుంచి యిప్పటి వరకు లెక్కవేసిచూస్తే, సిబ్బందిపై సగటు తలసరి సాలీనా వ్యయం 200 శాతంపై చిల్కు, సామగ్రుల ధరలు 350 శాతంపై చిల్కు పెరిగినా, ఈ రెండు దశాబ్దాలలో ప్రయాణపు ఛార్జీలు సగటున సుమారు 70 శాతం, సరుకు రవాణా ఛార్జీలు సగటున సుమారు 100 శాతం మాత్రమే పెరిగాయని మంత్రి అన్నారు.

ఇటీవలి సంవత్సరాలలో ప్రయాణపు ఛార్జీలను ఏమీ పెంచలేదనే విషయాన్ని శ్రీ జగజ్జీవన్ రాం ప్రత్యేకించి నొక్కి చెప్పారు. సరుకు రవాణా రేట్లనుకూడా ఖర్చు పెరుగుదలకు తగిన నిష్పత్తిలో పెంచలేదు. ఆహారధాన్యాలు, ఉప్పు, నూనెగింజలు, ఖనిజాలవంటి అనేక వస్తు సామగ్రుల విషయంలో రవాణా రేట్లను కొంత నష్టదాయకమయిన స్థాయిలోనే నిలిపి ఉంచడం జరిగింది. పరిశ్రమలను ప్రోత్సహించి ఎగుమతులను పెంచడం కోసమే ఇది ఇలా చేయడం జరుగుతోంది. బొగ్గు రవాణాకు టన్ను మైలుకు బ్రాడ్‌గేజిపై రు.3.80 నయాపైసలు, మీటరుగేజిపై రు.5.79 నయాపైసలు ఖర్చుఅయితే, దాని

(చివరపేజి చూడుడు)

### రైల్వేల బడ్జెటు సంగ్రహ స్వరూపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కోట్ల రూపాయలలో)

| | అసలు | సవరించిన అంచనా | బడ్జెటు అంచనా |
|---|---|---|---|
| | 1959-60 | 1960-61 | 1961-62 |
| మొత్తం ఆదాయం | 422.33 | 458.00 | 499.02 |
| సాధారణ నిర్వహణ వ్యయం | 289.52 | 326.31 | 332.53 |
| అమాం బాపతు ఖర్చు నికరం | 13.16 | 15.91 | 14.88 |
| అరుగుదల రిజర్వునిధికి కేటాయింపు | 45.00 | 45.00 | 65.0 |
| వేసిన రైలుమార్గాలకి చెల్లింపులు | 0.10 | 0.09 | 0.13 |
| మొత్తం | 347.78 | 387.31 | 412.54 |
| (2 నుంచి 5 వరకూ) | | | |
| నికర రైల్వే రెవిన్యూలు | 74.55 | 70.69 | 66.48 |
| జనరలు రెవిన్యూలకు డివిడెండు | 54.43 | 56.66 | 65.34 |
| ప్రయాయాణీకుల ఛార్జీలపై పన్నుకు సంబంధించిన చెల్లింపులు | | | 12.50 |
| మిగులు నికరం | 20.12 | 14.03 | 8.64 |

## కాంగో ఘటనలపై నెహ్రూ భీతాహం

### గుండాలపరిపాలనపక్షానకాక సరిగాపినియోగించే హామీఉంటే యుద్ధసేనల్నిపంపిస్తామని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రి 15

కాంగో సంఘటన పట్ల లుముంబా ఘోర హత్య పట్ల యీవేళ లోకసభలో ప్రధాని నెహ్రూ తన భీతాహాన్ని ప్రకటించారు.

లుముంబాను హత్యచేసినవారు ఆ హత్యచేయడమే కాక ఐక్యరాజ్య సమితి కార్యక్రమ విధానాన్నంతాధిక్కరించి సమితిని, సమితి రాజీ సంఘాన్ని ఎన్నోరకాల అవమాన పరిచారని నెహ్రూ ఉద్రిక్తకంఠముతో తెలుపుతుంటే అందరూ మ్రాన్పడి నిశ్శబ్దంగా విన్నారు. లుముంబా హత్య కోధాన్ని కలిగిస్తుంది. అప్పుడేకొన్ని సంఘటనలు ప్రారంభమయ్యాయి కూడా అని ఆయన అన్నారు.

ఇప్పుడు కాంగోను ఏలుతున్న గుండాలకు అనుకూలముగా కాక సరైన పద్ధతిలో వినియోగిస్తామన్న హామీఇస్తే ఇండియానుండి కాంగోకు 7 యుద్ధసేనలను పంపడానికి సిద్ధమేనని కూడా నేడు నెహ్రూ ప్రకటించారు.

ఎ.కె గోపాలన్, ఎస్.ఎ. డాంగేలు వాయిదా తీర్మానాలపై మాట్లాడుతూ నెహ్రూ పైవివరాలు పేర్కొన్నారు.

రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్త ప్రభృతుల ప్రశ్నలకు జవాబిస్తూ కాంగోలో పార్లమెంటు ఏర్పాటై మా ప్రభుత్వం ఇదీఅనినిర్ధారించేవరకు యే ప్రభుత్వాన్ని గుర్తించే ప్రమేయమే లేదన్నారు. భద్రతాసంఘ సమావేశ నిర్ణయాలపట్ల ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాంగోలో పరిణామాలకు బెల్జియమే బాధ్యత వహించాల్సినదని గూడా ఆయన ప్రస్తావించారు.

### కాంగోలో ఉద్రిక్తత

లుముంబా హత్యావార్త విన్న పిమ్మట వలువురు కాంగోశాసులు కంటనీరు పెట్టారు బెల్జియం రాజును చంపి తీరుతామని కొందరు శపథాలు చేశారు. కొందరు సైనికులు ఐరోపీయులను హతమారుస్తామని ఉద్రేకపడినారు. హోటళ్ళలో ఐరోపీయుల దిక్కుచూసినవారే లేరు. అశాంతి ప్రజ్వలించకుండా లుముంబా అనుకూల సేనాధిపతి లుండూలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడని తెలుస్తున్నది.

### బక్షీ విచారం

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహ్మద్ నేడుశాసనసభలోలుముంబా హత్యపట్ల విచారాన్ని వెల్లడిస్తూ సమితి తన ప్రతిష్ఠను పూర్తిగా సమాధి చేసుకున్నదని అన్నాడు.

### విజయవాడలో హర్తాళ్

లుముంబా హత్యకు నిరసనగా నేడు నగరంలోని అనేక దుకాణాలు మూసివేయబడి హర్తాళ్ జరిపాయి. గవర్నర్ పేట, గాంధీ నగరాలలో యీ హర్తాళ్ విజయవంతంగా జరిగింది.

### భద్రతా సంఘంలో రష్యా తీర్మానం

న్యూయార్క్, ఫిబ్ర 15

అంతర్జాతీయ సమితి ప్రధాన కార్యదర్శి పదవినుండి డాగ్ హామర్ షెల్డును తొలగించాలని, కాంగోలో సమితి చర్యలను రద్దు పరచాలని కోరుతూ నిన్నరాత్రి రష్యా భద్రతా సంఘములో ఒక తీర్మానమును ప్రతిపాదించింది. తర్వాత అధికార రిత్యా ప్రచురితమైన ఆ తీర్మానములో బెల్జియంపై చర్యలు తీసికోవాలని, కాంగో నుండి బెల్జియం వారినందరిని ఉపసంహరించాలని కూడ కోరబడినది.

కటాంగా రాష్ట్ర అధ్యక్షులు షోంబేను, కాంగో సైనికాధ్యక్షులు జనరల్ జోసెఫ్ మొబుటును సమితి అరెస్టుచేసి విచారణ జరిపాలని కూడ ఆ తీర్మానములో అభ్యర్థించనైనది.

### ఛాగ్లా విజ్ఞప్తి

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 15

అమెరికా యందలి భారత రాయబారి శ్రీ ఎం. సి. ఛాగ్లా రాష్ట్రీయ కార్యదర్శి డీన్‌రస్క్‌తో నిన్నరాత్రి కలిసి కాంగో సమస్యను చర్చించారు.

కాంగో మాజీ ప్రధాన మంత్రి మృత్యువు కారణంగా సమితి కార్యదర్శిగా డాగ్ హామర్ షెల్డు గుర్తింపును ఉపసంహరించుకుంటూ రష్యా ప్రకటించిన కొద్ది సేపట్లోనే శ్రీ ఛాగ్లా డీన్‌రస్క్‌ను కలియుటకు రాష్ట్రీశాఖ కార్యాలయమునకు అనుకోని రీతిగా వెళ్ళారు డీన్‌రస్క్‌తో 30 నిముషాలపాటు సంభాషించి బయటికి వచ్చిన ఛాగ్లా విలేఖరులతో ముచ్చటిస్తూ "నేనెందుకు వచ్చానో మీకు తెలుసు. లుముంబా మరణం మాకు చాలా విచారం కలిగించింది." అని అన్నారు.

కాంగోలో అంతర్యుద్ధ సంభవించకుండ, విదేశీ బలాలు యెట్టి జోక్యం తీసికోకుండ అన్ని చర్యలు తీసికోవాలని శ్రీ ఛాగ్లా చెప్పారు. కాంగో యందలి సమితి సైన్యాన్ని బలపరచి అన్నిటికన్నా మొదట అచట ఉన్న యితర సైన్యాలన్నిటిని రద్దు చేయాలని, విదేశీ జోక్యాన్ని ముఖ్యంగా బెల్జియం జోక్యాన్ని అరికట్టాలని, కాంగో పరిస్థితులను కాంగో వారికే వదలాలని, కాంగోవారు కోరినంత కాలం సమితి మార్గదర్శకత్వం వహించాలని శ్రీ ఛాగ్లా కోరారు.

డాగ్ హామర్ షెల్డుపై రష్యా తీసికొన్న చర్య అంతర్జాతీయ సమితిని బలపరచగలదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా తన ప్రభుత్వ ఉద్దేశము తనకింతవరకు తెలుపబడలేదని భారత రాయబారి చెప్పారు. డీన్‌రస్క్‌తో అరగంటపాటు సాగిన సంభాషణ సంతృప్తికరంగా యుండిందని కూడ శ్రీ ఛాగ్లా విలేఖరులకు తెలిపారు.

## భూటాన్-చైనా సరిహద్దు

### చైనాతో చర్చలు జరుపుటకు భారతదేశమున కధికారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

రాజధానిలో వారంరోజులపాటు గడిపిన పిదప భూటాన్ మహారాజు నేటి ఉదయం బెగ్లూర్‌నకు బయలుదేరుటకు ముందు ఒక ప్రకటనచేస్తూ భూటాన్ ఉత్తర సరిహద్దునకు సంబంధించిన విషయమే దైనా సరే భారతప్రభుత్వం చైనాతో చర్చించుటకు తాను భూటాన్ ప్రభుత్వపక్షాన భారతప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూను అభ్యర్థించినట్లు తెలియజేశారు.

సరిహద్దువిషయమై చైనా-భారత దేశాలు జరిపిన సంభాషణల నివేదిక నిన్న పార్లమెంటులో ప్రవేశపెట్టబడినది. సిక్కిం, భూటాన్ సరిహద్దులు భారతదేశమునకు సంబంధించినవి కానందున వాటి విషయం చైనా, భారతదేశంతో సంప్రదించుటకు యిష్టపడుట లేదని ఆ నివేదికలో ఉంది. ఈ శూన్యభాగమందలి 250 చదరపు మైళ్ళ భూటాన్ భూభాగం చైనా అంతర్భాగంగా చైనాపటాల్లో చూపెట్టబడినది.

భారత ప్రధానితో తన సంభాషణలు సంతృప్తికరముగా సాగించినందుకు మహారాజు సంతోషం వెలిబుచ్చారు భూటాన్ తలపెట్టిన ప్రాయోజకుల విషయమై చర్చించి తగు సలహాల నిచ్చినందుకు భారత ప్రభుత్వమును, పార్లమెంటు సభ్యులను మహారాజు అభినందించారు.

## అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం శీఘ్రీకృషి

### లావోస్ విషయమై ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 15

లావోస్‌నందలి అత్యవసర పరిస్థితులవల్ల అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం శీఘ్రంగా తన పనిని సాగించవలసిన అవసరమేర్పడిందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడులోకసభలో వెల్లడించారు.

జెనీవా వద్దకల పెద్ద సమావేశమును యేర్పాటు చేయాలని కాంబోడియా చేసిన సూచన తర్వాత పరిశీలింపబడవచ్చునని ఆయనన్నారు.

లావోస్ పరిస్థితిని పరిశీలించుటకు శీఘ్రాగ్రి సమావేశమును యేర్పాటు చేయు విషయమై భారత ప్రభుత్వ అభిప్రాయాలను తెలుపవలసినదిగా శ్రీ హేంబారువా కోరగా శ్రీ నెహ్రూ పైవిధంగా సమాధానమిచ్చారు.

"జెనీవావంటి సమావేశమునేర్పాటు చేయుటకు భారతదేశం వ్యతిరేకి కాదు కాని అదిచాలా సమయమును తీసికుంటుంది. అంతేకాక అందుపాల్గొనువారందరి అంగీకారము పొందాల్సి ఉంటుంది" అని శ్రీ నెహ్రూ చెప్పారు.

లావోస్ విషయమై శ్రీ శుక్లా, తదితరులు అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ పర్యవేక్షక సంఘం పనినిపునః ప్రారంభించు విషయం యింకా పరిశీలనలో యుందని; రష్యా-అమెరికాల అభిప్రాయాలపై భారతదేశం వేచియున్నదని, భారతదేశం నేరుగా రష్యాను అడుగకున్నాకూడా యీ ప్రతిపాదనకు అది తన ఇష్టమును తెలిపిందని శ్రీ నెహ్రూ అన్నారు.

అమెరికాలో నూతనాధ్యక్షులు పదవీ స్వీకారంచేసినపిదప అమెరికా-లావోస్ పాలసీలో మార్పేమైనా వచ్చిందా? అని శ్రీ జోషిమ్ అల్వా ప్రశ్నించగా అమెరికా నూతనప్రభుత్వము కొన్ని ముఖ్యసమస్యలను పరిశీలించుచున్నదని, అలా పరిశీలించి కొన్ని నూతన పద్ధతులను అనుసరిస్తున్నదని, అయితే లావోస్ విషయములో అనుసరింపబడు నూతన పద్ధతి యేది తనకు తెలియదని శ్రీ నెహ్రూ ప్రత్యుత్తరించారు.

"కెనడా, ప్రస్తుత లావోస్ ప్రభుత్వముతోసహాపర్యవేక్షకసంఘమునకు సంబంధించిన అన్ని ప్రభుత్వాలు సంఘ పనిని పునః ప్రారంభించుటకు అంగీకరించినా? అని శ్రీ హెచ్.సి. మాథుర్ ప్రశ్నించగా అన్ని ప్రభుత్వాలు అంగీకరించిన కష్టమేలేదని, కాని వార్తా పత్రికల్లో ప్రకటనలు మాత్రం ప్రచురితమౌతున్నాయని. ఒక విధంగా అంగీకరించినా ఇతరులకు నచ్చని షరతులుపెట్టారని శ్రీ నెహ్రూ తెలిపారు.

"ప్రత్యర్థులకు సాయుధసామగ్రిని, మందుగుండును అగ్రరాజ్యాలు సరఫరా చేయుటకు భారత ప్రభుత్వము వ్యతిరేకించిందా?" అని డా॥ రాం సుభాగ్ సింగ్ ప్రశ్నించగా యుద్ధ సామగ్రి సరఫరా చేయబడిందని, ఇది ముందు కూడ కొనసాగగలదని, అగ్రరాజ్యాలకు సంబంధించినంతవరకు మనము చెప్పుమాటలు వినుటకు ఒక హద్దు ఉందని శ్రీ నెహ్రూ చెప్పారు.

ప్రస్తుత యిన్టర్నేషనల్ ప్రభుత్వవిషయములో భారత ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలుపవలసిందని కోరగా ఆ ప్రభుత్వముతో భారత ప్రభుత్వానికి గొప్ప సంబంధాలేవీలేవని, అన్ని విషయాలందు దానిని భారత ప్రభుత్వము గుర్తించుటలేదని, కొన్ని చిన్న విషయాలలో మాత్రం భారత ప్రతినిధులు స్థానిక ప్రభుత్వముతో సంబంధము కలిగించుకోవలసియుందని ప్రధాని అన్నారు.

## ఎలిజబెత్‌రాణి పర్యటన తిరిగి ప్రారంభం

దుర్గాపూర్, ఫిబ్రవరి 15

బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ తిరిగి రేపు ఢాకా నుంచి యిక్కడికి రావడంతో ఆమె భారతదేశ పర్యటనలో రెండో భాగం ప్రారంభమౌతుంది. ఈ పర్యటనలో ఆమె కలకత్తా, మద్రాసు, బెంగుళూరు, బొంబాయి, కాశీ పట్నాలకు వెళ్తుంది. అక్కడి నుండి ఆమె నేపాల్ వెళ్ళి రెండు రోజులుండి మార్చి 1 న ఢిల్లీ వచ్చి ఒక రోజు ఉంటుంది. మరునాడామె భర్తతో సహా టెహరాన్‌కు ప్రయాణమై వెళ్తుంది.

## లూలూబర్గులో ఇద్దరు బెల్జియన్‌ల వధ

లియోపాల్డువిల్లి, ఫిబ్ర 15

ఉత్తరకసైరాష్ట్రి రాజధానిలులూబర్గులో సోమవారం రాత్రి ఉద్రిక్త కాంగోపౌరులు నలుగురు కలిసి ఒక హోటల్‌లో కూర్చున్న ఇద్దరు బెల్జియన్‌లను చంపారు. లుముంబాహత్య పట్ల ఆ బెల్జియన్‌లు విచారం ప్రకటించనందున వారావని చేశారు. అదే హోటల్‌లోఉన్న ఒక స్వీడిష్ సమితి అధికారిని వారేమీ చేయలేదు

నిన్నటిరోజు లూలూబర్గులో తీవ్రముగా పోరాటం సాగిందట. కర్ఫ్యూ విధించబడిందనీ, విమానాశ్రయము మూసివేయబడిందనీ తెలిసింది. అందువలన మొబుటుపంపిన సైనికాధికారి లూలూబర్గులో నిన్న దిగజాలక పోయాడట.

లియోపాల్డువిల్లి లోని ఆఫ్రికన్‌ల పేటలలో నిన్నరాత్రి కొట్లాటలు జరిగాయట.

**పెండ్లికుమారులకు సూట్లు లేక షేర్‌వాని**

హైక్లాస్ పులెస్‌సూటింగ్- విదేశీ మరియు స్వదేశీలకొరకు దయచేయండి.

**ఆర్. పెంటోజి**

పత్తర్‌గట్టి — హైద్రాబాద్. (A.A.)

**వివాహాది శుభ కార్యముల కొరకు నూతన రకములలో**

**బనారస్**

బ్రోకేడ్, టిస్యూ, కతాన్, రీ బూటాలలో మరియు

కంచి, ధర్మవరం పట్టు చీరెలు విరివిగా వచ్చియున్నవి.

శుభ కార్యముల కొరకు బట్టలు కొనుటకు వచ్చినప్పుడు

**మా దుకాణమును సందర్శించండి.**

**బెజుగం వెంకయ్య**

(B Venkaiah)

కింగ్స్‌వే సికింద్రాబాద్.

ఫోన్: నెం. 6848

Laxmi & Co.

## లుముంబామృతికి క్రుశ్చేవ్ సంతాపప్రకటన

మాస్కో, ఫిబ్ర 15

కాంగో మాజీప్రధాని పాట్రిస్ లుముంబా హత్యచెయ్యబడ్డతర్వాత ఆయనమృతికి సంతాపము తెలుపుతూ సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ లుముంబా ప్రభుత్వానికి చెందిన "గట్టిమనిషి" అంధోనీగిజెంగాకు సానుభూతి సందేశాన్ని పంపినట్లు టాస్ వార్తాసంస్థ నిన్నప్రకటించింది.

నేరస్తులకు దండన విధించేవిషయంలో సాయశక్తులకృషిచేసి కాంగోలో సాగుతున్న సమరంలో పాల్గొంటున్న దేశభక్తులకు రష్యా సాయపడుతుందని సోవియట్ ప్రధాని తమ సందేశంలో పేర్కొన్నట్లు టాస్ వార్తా సంస్థ తెలిపింది.

కాంగో రిపబ్లిక్ శాశ్వతాధిపతిగా గిజెంగాను క్రుశ్చేవ్ తమ సందేశంలోసంబోధించారు. కీలకవిధంగా తాను వ్యక్తిగతంగాను, సోవియట్ ప్రజానీకం తరపున గిజెంగాను పేర్కొంటున్నట్లు దానిలో ఆయన వెల్లడించారు.

కాంగోనాయకుడైన లుముంబా మృతికి విచారంతెలుపుతూ ఆయన సతీమణికి సోవియట్ ప్రధాని ప్రత్యేకంగా సానుభూతిని తెలిపారు. దానిలో యిలావున్నది.

లుముంబాకుటుంబానికి సోవియట్ యూనియన్ ప్రజలనుంచి, దాని ప్రభుత్వంనుంచి సహాయ సానుభూతులు వుండగలవని చెప్పబడింది.

## పరికరాలకుసానపెట్టే యంత్రం

భారత దేశంలో తయారు చేసే ఏర్పాటు

లండన్, ఫిబ్రవరి 15

ప్రిసిషన్-గ్రైండింగ్ యంత్రాలను హైద్రాబాదులోని ప్రాగా టూల్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో తయారు చేసే ఒప్పందం ఇంగ్లండ్‌లోని ఎ. ఎ. జోన్స్ - షిప్‌మన్ లిమిటెడ్‌తో కుదిరినది. ఈ రకం యంత్రాలను స్థయారుచేసే విషయంలో ప్రాగా సంతకు తగుసహాయం చేసేందుకు జోన్స్-షిప్‌మన్ సంస్థ తాలూకు ఇద్దరు సీనియర్ ఇంజనీర్‌లు-శ్రీ ఆర్. డబ్ల్యు. మాసన్, ఎ. జాక్సన్ భారత దేశానికి వస్తున్నారు.

పరికరాలను కోసి, ఖచ్చితముగా ఉండేట్టు సానపెట్టడానికి ఈ యంత్రం పనికి వస్తుంది. యంత్రాగారాలలోని రకరకాల "కట్టర్లను" దీనిమీద సానపెట్టవచ్చు- చాలాతొందరగా తెములుతుంది పని. ఇప్పటిఒప్పందము ప్రకారం ప్రాగా సంస్థకు ఈ యంత్రాలను తయారుచేసి విక్రయించే హక్కు ఉంటుంది.

.....

## తమిళనాడ్ ప్రజలకు మరోపార్టీ యేర్పడాలి

సోషలిస్టుపార్టీ మాజీకార్యదర్శి అభిప్రాయం

హైద్రాబాద్, ఫిబ్రవరి 15

తమిళనాడులోని అబ్రాహ్మణులకు చెందిన కులాలకు సంబంధించిన మధ్య తరగతి అంతకు పైస్థాయిలోని వర్గాలకు మద్రాసులోని ద్రవిడకజగం ద్రవిడ మున్నేత్ర కజగం సంస్థలు ప్రాతినిధ్యము వహిస్తున్నాయని "మ్యాన్ కైండ్" ప్రచురణకర్త, సోషలిస్టుపార్టీ మాజీ కార్యదర్శి శ్రీ వై. జి. మురహరి యిక్కడ పార్టీ కేంద్ర కార్యాలయములో జరిగిన ఆలోచన సదస్సులో చేసిన ప్రసంగములో వెల్లడించారు. ఈ రెండు సంస్థల యాజమాన్యాన సాగుతున్న ఉద్యమము నగరాలకు, బస్తీలకు పరిమితమై వున్న మధ్యతరగతికి చెందినదని అది పూర్తిగా యీ వర్గాలకు చెందిన వారిని పెడత్రోవ పట్టేటట్లు చేస్తుందని. వీటి నాయకులు నేడు సినిమాలద్వారా తమ చుట్టూ చేరే ప్రజానీకాన్ని ఆకట్టుకొనేందుకు కృషి చేస్తున్నారనీ వీరు తెలిపారు.

ఈ విధముగా మధ్యతరగతికి పైస్థాయికి చెందిన వర్గాలను కులతత్వ పూరితులను చేయటానికి వినియోగించుకోవటము తటస్థించిందని ఇప్పుడు బ్రాహ్మణ కులములోని పైవారితో సంబంధాలను పెట్టుకోడానికి మంతనాలాడుతున్నారని వీరన్నారు.

ద్రవిడ మున్నేత్రకజగం, స్వతంత్ర పార్టీలోని బ్రాహ్మణ సంఘములపై ఆధిపత్యము వహిస్తున్నదనడానికి వారు యీసంస్థతో చేతులు కలిపి పని చేయడానికి తయారు కావడమే ప్రత్యక్ష నిదర్శనమని శ్రీ మురహరి అభిప్రాయాన్ని ప్రకటించారు.

గతంలో కాంగ్రెసుచేత ద్రవిడ కజగం బలపర్చబడింది. తమిళనాడులోని ప్రజానీకము యీ విషయాలను పరిశీలించి ఒక జాతీయ సంఘముగా ఏర్పడేందుకు కృషి చేయవలసిన సమయమాసన్నమైంది. ప్రస్తుతము సోషలిస్టు పార్టీ తమిళ అసరుకజగం ప్రజలను జాతీయ దృక్పథ మలవర్చుకునేందుకు విప్లవశాంతులు వెల్లోందుటకు ప్రాతినిధ్యము వహిస్తున్నాయని ఆయన తెలియ చేశారు.

కార్తీక సం. పాల్గుణ శు॥ పాడ్యమి
ఉ 10-18 శతభిషం సా 4-47
అ॥ 10-38 మ॥ 12-9 వరకు
(శ్రీ వాసు॥ శకము: 27-11-1882)
16-2-1961 గురువారము

"అమృతము విద్యయుఁ
బ రమ హి త ము
సే యు టఁ బు చ్చి
కొంద్రు దానినిదానిఁ
సుమతులు విషమువలన
నై న మహీశ్వర నీచ
మగు జనముచేనై నన్".

— భారతము (శాంతి)


# గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 ఫిబ్రవరి 16

గురువారము


## రాష్ట్రపతి ప్రసంగం

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పార్లమెంటు బడ్జెటు సమావేశాన్ని మొన్న ప్రారంభిస్తూమనదేశం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సమీక్షించారు. వర్తమాన సంవత్సరంలో వ్యవసాయ పారిశ్రామిక రంగములందు పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని, రానున్న సంవత్సరం నేటికన్నా ఆశాజనకంగా ఉండగలదన్న భావాన్ని వ్యక్తం చేశారు.

భవిష్యత్తువైపు ఆశాదృక్కులతో పురోగమించడం ప్రస్తుతం జరిగిన, జరుగుతున్న దేశనిర్మాణ కృషిని సమీక్షించుకొనడం నేటి కర్తవ్యము. అంతర్జాతీయంగా వివిధ పరిణామాలకు లోనవుతూ తీవ్రగతిన పరివర్తన చెందుతున్న నేటి ప్రపంచంలో దేశం ఒక సంవత్సరంలో సాధించిన అభివృద్ధిని నిర్దుష్టంగా లెక్కకట్టి చెప్పడం అంతగా సులభమైన పని కాదు. విదేశ వ్యవహారాలకు సంబంధించినంత వరకు మనం ఇంతకాలం నుండీ అనుసరిస్తున్న విధానం నుండి వైదొలగడమన్న ప్రశ్నే లేదు; దీనినే రాష్ట్రపతి తమ ప్రసంగంలో ప్రస్తావించారు.

చైనాతో మనకు గల సరిహద్దు సమస్య అపరిష్కృతంగా ఉన్నది. ఆ సమస్యా పరిష్కారానికి శాంతియుతంగా చేయవలసిన కృషిని ప్రభుత్వం కొనసాగిస్తూనే ఉన్నది. పెకింగ్ ప్రభుత్వం ఉత్తర సరిహద్దు విషయమై ఏకపక్షంగా తీసుకొనే నిర్ణయాలను గాని, అనుసరించే విధానాలనుగాని మనం ఆమోదించబోమని సరిహద్దు దురాక్రమణలను నిరోధించడానికి తగు చర్యలను మన ప్రభుత్వంతీసుకొంటూనే ఉన్నదని రాష్ట్రపతి తమ ప్రసంగంలో ప్రస్తావించి ఉన్నారు. కాంగో-లావోస్ దేశాలలో ఏర్పడిన క్లిష్ట పరిణామాలను పేర్కొంటూ ఇటీవల పెక్కు ఆఫ్రికా దేశాలు స్వాతంత్ర్యాన్ని పొందడాన్ని ఆహ్వానించారు.

అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికై నా యుద్ధాన్ని ఆహ్వానించడం అభిలషణీయం కాదు. అన్ని వివాదాలు శాంతియుతంగా పరిష్కరించుకొనబడవలెను. సంయుక్త రాజ్య సమితిని యుద్ధాలు ఘర్షణల నివారణకు బలీయమైన సాధనగా రూపొందించుకొనుటలోనే ప్రపంచ శాంతికి భద్రత కలదు. మన దేశం అనుసరిస్తున్న తటస్థ విధానం పొరుగు దేశాలతో మనకున్న వివాదాల పరిష్కారానికి ఎక్కువ తోడ్పడనంత మాత్రాన ఆవిధానమే సరియైనదికాదని ఎవరూ అనజాలరు. అన్ని దేశాలు శాంతి సరిపోయేంతకు తటస్థ విధాన ఉత్కృష్టతను ప్రశంసించియే ఉన్నవి. గోవాలో ఇంకా వలస తత్వాన్ని అంతమొందింపవలసి ఉన్నది. రాష్ట్రపతి ఈ అంశాన్ని ప్రస్తావించి భారత దేశం శాంతియుతంగా దీని విముక్తిని సాధించుటకు కట్టుబడి ఉన్నదన్నారు. మనకు పొరుగు దేశాలతో ఉన్న వివాదాలలో ప్రభుత్వం మరికొంత సమర్థంగా వ్యవహరించాలని ప్రతిఒక్కరూ కాంక్షిస్తున్నారు.

రాష్ట్రపతి తమ ప్రసంగంలో సూచించినట్లు వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి కొంత కాన్పిస్తున్నా ఈ అభివృద్ధి ఆశించినంతగా లేదనుట మాత్రము స్పష్టము. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో జాతీయాదాయాన్ని 25 శాతం పెంచాలనుకున్న లక్ష్యాన్ని మనం అందుకోలేదు. ఈ ప్రణాళిక యొక్క తొలి నాల్గు సంవత్సరాలలో జాతీయాదాయాన్ని పది శాతం మేరకు మాత్రమే పెంచగలిగాము. ఆహార ధాన్యాలు వస్త్రాలధరల తగ్గింపునకు జరుగుతున్న కృషి గూడా అంతగా సంతృప్తిని ఇవ్వడంలేదు. గత సంవత్సరంలో ధరల స్థాయి ఆరు శాతం పెరిగినది; ఉత్పత్తుల పెరుగుదల ఒకవైపు కాన్పిస్తున్నా ధరలు గూడా అదే దామాషాలో పెరుగుతున్నాయి.

వ్యవసాయ రంగంలో సాధింపబడుతున్న అభివృద్ధి ఇంకా ఆహార అవసరాలకై విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించే స్థితిలో లేదు. ప్రకృతి కల్పించే ఒడుదొడుకులను తట్టుకోవడానికి అధికంగా కృషి చేయవలసి ఉన్నది. అధికార వికేంద్రీకరణ పంచాయతీ రాజ్ స్థాపనవల్ల ప్రణాళికా కార్యక్రమాలకు ప్రజల నుండి ఎక్కువ ప్రోత్సాహం లభించి స్థానికాభివృద్ధిపనులపట్ల వారి ఆసక్తిని హెచ్చింపచేయడం జరుగుతున్నా దేశాభివృద్ధికి ప్రధాన ప్రాతిపదిక అయిన వ్యవసాయ రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి పరచుటలోను, ప్రజల జీవన పరిస్థితులను అభివృద్ధి పరచడంలోను ఇంకా చేయవలసినది చాలా కలదు. మూడవ ప్రణాళికను త్వరలోనే అమలు పరచబోతున్నాం కావున దాన్ని విజయవంతం చేయుటకై తీసుకొనవలసిన చర్యలను పార్లమెంటు ఆలోచించి తగు వాతావరణాన్ని సృష్టించవలసి ఉన్నది. రాష్ట్రపతి ప్రసంగంపై జరిగే చర్చ దేశం ఎదుర్కొనే ప్రస్తుత సమస్యలను పార్లమెంటు సభ్యులు చర్చించేందుకు అవకాశాన్ని ఇవ్వగలదని చెప్పవచ్చును.

—

## మానవకోటి మనుగడకు శాస్త్రవిజ్ఞానం తోడ్పడాలి

నానక్‌రాం భగవాన్‌దాస్ సైన్సుకాలేజీ విద్యార్థుల వీడ్కోలు సభలో జూస్టన్ ఉద్బోధ

హైద్రాబాద్, ఫిబ్ర 15

దేశంలో శాస్త్ర విజ్ఞాన విషయాలకు సంబంధించిన చదువులయొక్క ఆవశ్యకతను గురించి భారతదేశపు మాంచెస్టరీ పథకపు డైరెక్టర్ శ్రీ ఎ. ఎం. జూస్టన్ వివరించారు.

ప్రపంచంలో సాగుతున్న పురోగతికి చెందిన కార్యక్రమాలలో విజ్ఞాన శాస్త్రం నిర్వహించిన ప్రముఖ పాత్రను పేర్కొంటూ శాస్త్ర విజ్ఞాన పారంగతులైన విద్యాధికులను దేశములో తయారు చేయవలసిన అవసరమున్నదని ఆయన స్థానిక నానక్‌రాం భగవాన్ దాస్ సైన్సు కాలేజి విద్యార్థులకు వీడ్కోలు సందేశమిస్తూ చేసిన ప్రసంగంలో పేర్కొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానం నిర్మూలన కార్యకలాపాల కుపయోగించకుండా మానవకోటి జీవించడానికి అనువైన వాతావరణాన్ని పరిస్థితులను రూపొందించుటకు విని యోగించాలని జూస్టన్ ప్రసంగిస్తూ యీ కళాశాల సాగిస్తున్న కృషిని ప్రశంసించారు.

జూస్టన్ ప్రసంగానికి ముందు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ బంసీధర్ విద్యాలంకార్ అతిథికి స్వాగతం చెబుతూ చేసిన ఉపన్యాసంలో యీ సంస్థలో 611 మంది విద్యార్థులు చదువుతున్నారని, యీ సంవత్సరంలో తమిళాన్నికూడ రెండవ భాష పాఠ్యాంశములలో చేర్పటం జరిగిందని వివరించి, కళాశాల మాగజైన్ "త్రివేణి"ని మరాఠీ, కన్నడములతో కలుపుకొని ఆరు భాషలలో ప్రచురించటం జరిగిందన్నారు.

అనంతరం శ్రీమతి ప్రేమలతా గుప్త బహుమతి ప్రదానం చేశారు.

రాష్ట్రదర్శన యాత్రకావిస్తున్న పత్రికా విలేఖరుల జట్టు విశాఖపట్నం నురేవునందర్శించినప్పటి దృశ్యం.

## కలకత్తా,బొంబాయి,మద్రాసులకు విద్యుచ్ఛక్తి రైళ్ళు

బొగ్గు, ఉక్కుకర్మాగారాకు చాలావరకు సౌకర్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కలకత్తా ప్రాంతంలో తూర్పు రైల్వేలోని సీల్దా-రాణఘాట్, డండం-బోన్‌గావ్ మార్గాలలో విద్యుచ్ఛక్తి రైళ్లు నడపేందుకు ఓవర్ హెడ్ సాధన సామగ్రిని అమర్చేందుకు టెండర్లు కోరారు.

ఈవారాలోక్‌సభలో రైల్వే బడ్జెటును సమర్పిస్తూ శ్రీ జగ్జీవన్‌రాం పై విషయం తెలియజేశారు. దక్షిణ సీల్దా సెక్షనులలో సివిల్ ఇంజనీరింగు పనులు సాగుతున్నాయనికూడా మంత్రి చెప్పారు.

ఇగల్‌పూరి- భూపావల్ సెక్షనులో సివిల్ ఇంజనీరింగు పనులు పూర్తయ్యాయి. మద్రాసు - తాంబరం- విల్లుపురం సెక్షనులలో 25 కె. వి. ఎ. సి. పద్ధతిలో విద్యుచ్ఛక్తి రైళ్ళు నడపాలని నిర్ణయించబడింది కాబట్టి, ఆ సెక్షనులో పనులుచకచకా సాగుతాయి. అందుకు సంబంధించిన సాంకేతిక వివరాలకు తుది మెరుగులు దిద్దడ మయిం .

సుమారు 1400 మైళ్ళ నిడివైన రైలుమార్గాలలో విద్యుచ్ఛక్తి రైళ్ళు నడిపేందుకు తయారుచేసిన కార్యక్రమంలో భాగంగా,తూర్పు రైల్వేలు ఉక్కు, బొగ్గుగని ప్రాంతాలలో దాదాపు 500 మైళ్ళ నిడివైన ప్రాంతంలో ద్వితీయ ప్రణాళికలో పని చాలవరకూ పూర్తవుతుంది. రాజ్‌ఖర్స్వార్- దంగూపాసీ, అసన్‌సోల్-గోమో ప్రాంతాలలో ఇది వరకే పని ప్రారంభించబడింది. తంతి-తపాలాశాఖ, విద్యుత్ సరఫరా అధికారులు నిర్వహించవలసిన అనుబంధపు పనులు పూర్తి కాగలదన్న ప్రస్తుత అంచనాల ప్రకారం దుర్గాపూర్- అసన్‌సోల్, గోమో-గయ, అసన్‌సోల్- సిని- జాజానగర్- రూర్కేలాలలో దశలవారీగా 1961 జూన్ నాటికి విద్యుచ్ఛక్తి రైళ్ళు నడవగలవని అనుకుంటున్నారు. గయ-మొఘల్‌సరాయ్, జాజానగర్- ఖరగపూర్ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి రైళ్ళు నడపడానికి సంబంధించిన పనులుకూడా సాగుతున్నాయనికూడా మంత్రి చెప్పారు.

—

ఆహార, వ్యవసాయ, కార్మిక శాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఫిబ్రవరి 17 న సాయంత్రం బయలుదేరి వరంగల్ వెళ్ళి అదేరోజు రాత్రి హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

## ప్రపంచ దేశాలు పరస్పరం ఆధారపడ్డవి

శ్రీమతి యూజిన్ ఆండర్సన్ వివరణ

మద్రాసు, ఫిబ్ర 15

డెన్మార్కులో మాజీ అమెరికా రాయబారిణి శ్రీమతి యూజిన్ ఆండర్సన్ ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ, "ప్రపంచంలోని దేశాలు పరస్పర ఆధారభూతమైనవనే విషయం అమెరికా విదేశ విధానానికి ప్రాతిపదిక సూత్రం. అదే సమయంలో ఇండియాలాగే అమెరికా కూడా తన స్వేచ్ఛను కాపాడుకోడానికి సంకల్పించిన దేశం" అని అన్నారు.

శ్రీమతి ఆండర్సన్ ప్రపంచ వ్యవహారాల భారతసంఘం తాలూకు మద్రాసు బ్రాంచి సమావేశంలో ప్రసంగించారు. పార్లమెంటు సభ్యుడు ఈ సంఘం ప్రెసిడెంటు అయిన శ్రీ సి ఆర్. పట్టాభిరామన్ అధ్యక్షత వహించారు.

అమెరికా విదేశ విధాన లక్ష్యాలను శ్రీమతి ఆండర్సన్ వివరిస్తూ ఇలా అన్నారు: "యాటం బాంబులయుద్ధ ప్రమాదం లేని శాంతియుత ప్రపంచ సృష్టికి అమెరికా పట్టుదలతో తెలివితేటలతో కృషి చేస్తుంది.

వ్యక్తులు, దేశాలు తమ ఆదర్శ ప్రకారం తమ సమాజాలను నెలకొల్పుకొనేటందుకై వారికి స్వేచ్ఛ ఉండే ప్రపంచ వ్యవస్థ కోసం కూడా అమెరికా కృషిచేస్తుంది. అటువంటి బహిరంగ సమాజాలు గల ప్రపంచంలో వైవిధ్యం, సహన భావాలు వర్ధిల్లగలవు. అమెరికా విధానం యొక్క ప్రధాన లక్ష్యాలలో మరొక్కటి దారిద్ర్యం, వ్యాధి, అజ్ఞానం అనే పీడత్రయాన్ని ప్రపంచంలో నాశనం చేయడం నూతన శాస్త్రీయ విజయాల సహాయంతో ఈ నాడు వీటిని నిర్మూలించడం సాధ్యం."

ప్రెసిడెంటు కెనెడీ ప్రకటనలను ఆధారంగా తీసుకొని తమ ఈ భావాలను వెలిబుచ్చుతున్నానని ఆమె చెప్పి. ఇంకా ఇలా అన్నది: అమెరికన్ ప్రభుత్వం ఈ బృహత్తర అంతర్జాతీయ సమస్యలను గమనించింది. హేతుబద్ధ సూత్రంగా పరిశీలిస్తున్నది. ప్రపంచ రాజకీయ ఆర్థిక సమస్యలను మాత్రమే కాక, సాంఘిక, విద్యా సమస్యలను కూడా నూతన అమెరికన్ ప్రభుత్వం శ్రద్ధగా యోచిస్తున్నది.

## మైసూరు ప్రభుత్వోద్యోగుల కొత్తజీతాలు

లక్షా 65వేలమందికి జీతాల పెరుగుదల

బెంగుళూరు, ఫిబ్ర 15

మైసూరు రాష్ట్రప్రభుత్వోద్యోగులలో సుమారు ఒక లక్షా 65వేలమంది 1961 జనవరి 1వతేదీనుంచి సవరించబడ్డ జీతాల స్కేళ్ళ ననుసరించి హెచ్చువరుమానాలు పొందుతారు. ఈయేర్పాటువల్ల రాష్ట్రప్రభుత్వానికి మరో 450 లక్షల రూపాయలు అధికంగా వ్యయమవుతుందని భావించబడుచున్నది.

రాష్ట్ర మంత్రివర్గం గతమూడు రోజులుగా సమావేశమై రాష్ట్ర వేతనాల సంఘం చేసినసిఫార్సులపై తుది నిర్ణయాలను తీసుకోడానికి పరిశీలనలు జరుపుతున్నది.

కొత్తజీతాలస్కేళ్ళదృష్ట్యా కరువు భత్యంలోని అధికభాగం ప్రాతిపదిక, కనీస జీతాలతో కలిపివేయబడుతుంది దానివల్ల రు.50 నుంచి (బేసిక్ రు.55 లు) కరువుభత్యం రు. 25)లు రు.60 వరకు (బేసిక్ రు. 50లు, కరువు భత్యం రు. 10లు) పెరిగేసూచనలు కనబడుతున్నవి.

# రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ప్రజల చొరవ

ప్రధాన ఆవశ్యకమని ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రసంగం

హైద్రాబాద్, ఫిబ్రవరి 15

"ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికంగా శీఘ్రాభివృద్ధిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో విలైనప్పుడల్లా సంప్రదిస్తూనే వుంటుందని అయితే దీనికి సరైన పరిష్కార మార్గం ప్రజల చేతులలోనే వుందని ప్రజలు చొరవ తీసుకొని ముందుకు వచ్చి పరిశ్రమలు నెలకొల్పినప్పుడే పారిశ్రామికంగా మన రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలమవుతుందని, రాష్ట్ర ప్రణాళికా, సమాచారశాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేటి రాత్రి ఆకాశవాణి. హైద్రాబాదు కేంద్రం నుంచి ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రణాళికా మంత్రి ప్రసంగం పూర్తి పాఠంఇది :—

"ఆధునిక పారిశ్రామిక విధానాలకు పుట్టుక స్థలమయిన యూరపులో అనాగరిక మానవులు జీవిస్తున్న కాలంలోనే, సంస్థానాధిపతుల ఐశ్వర్యం పనిముట్లు కళా నైపుణ్య ప్రతిభతో భారతదేశం విరాజిల్లింది ఆ తరువాత పశ్చిమ దేశాల వ్యాపారస్థులు ప్రప్రథమంగా భారతదేశంలో అడుగిడినప్పటికి కూడా మనదేశ పారిశ్రామికాభివృద్ధి ఐరోపాదేశాలకు పరకంగానూ తీసిపోలేదు". అని 1916-18 భారత పారిశ్రామిక వ్యవహారాల సంఘంనివేదిక ప్రారంభంలో పేర్కొనబడింది. భారతఆర్థిక వ్యవహారాలపై నిపుణులయిన డా॥ వేరాఅన్‌స్టే, 18వ శతాబ్దం వరకు భారతదేశ ఆర్థిక పరిస్థితి పురోగమన దశలో వున్నదనీ; ఇక్కడి ఉత్పత్తి విధానాలూ, పారిశ్రామిక, వాణిజ్య వ్యవహారాల నిర్వహణ ప్రపంచంలో ఏ ప్రాంతానికీ తీసిపోకుండా వున్నదనీ అన్నారు.

భారతదేశం ప్రతి పరిశ్రమకు మాతృభూమిగా పరిగణించబడింది. పిల్కు, నూలు వస్త్రాలతో పాటు, ఆకారం దాల్చిన ఇనుప పనిముట్లను కూడా ఒకప్పుడు మనం ఇతరదేశాలకు ఎగుమతి చేసేస్థితిలో వున్నాం. 1813 వరకూ భారతదేశంముఖ్యంగా వస్తువులను ఎగుమతి చేసే దేశంగానే వర్ధిల్లింది.

18వ శతాబ్దం ఆఖరున 19వ శతాబ్ది ఆరంభంలో ఇంగ్లాండులో జరిగిన పారిశ్రామిక విప్లవం అనేక రకాలయిన మార్పులు కొనితెచ్చింది. అందులో ముఖ్యమైనవి వివిధ రకాల యాంత్రిక శక్తిని ప్రవేశపెట్టడం, యంత్ర సామగ్రి అభివృద్ధి మొదలైనవి. సూయజ్ కాలువను తెరువటంలో బ్రిటన్‌లో తయారైన వస్తువులు భారతదేశానికి రావటం ఆరంభమయింది. పురాతన పద్ధతులలో తయారవుతూవున్న మన వస్తువులు మార్కెటులో బ్రిటన్ నుండి దిగుమతి అవుతున్న ఆధునిక పరికరాల పోటీకి నిలబడలేక పోయాయి. "ఆనాటి నుండి ప్రపంచానికి ప్రతి వస్తాన్ని ఎగుమతి చేస్తున్న భారతదేశం, ఇంగ్లాండు వస్త్రాల ఆకర్షణకు తట్టుకోలేక పోయింది". అని కారల్ మార్క్స్ ఒక చోట అన్నారు.

పారిశ్రామికీకరణ అవశ్యకత

ఆర్థిక పురోగమనంలో పారిశ్రామికీకరణకు అధిక పాత్ర ఉందని స్వతంత్ర భారత ప్రణాళికా నిర్మాతలు గుర్తెరగటంతో, పారిశ్రామిక అభివృద్ధికి భారతదేశం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది. తలసరి ఆదాయం అతి తక్కువగా వున్న మన వ్యవసాయక రాష్ట్రం పారిశ్రామికముగా శ్రీఘ్రగతిని పురోగమించవలసిన అవసరాన్ని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. వ్యవసాయ రంగంలో అదనంగావున్న మానవశక్తిని క్రమంగా పరిశ్రమలు, ఇతర రంగాలకు తరలించనిదే, వ్యవసాయాభివృద్ధి కూడా కొంత దూరంపోయాక ముందుకు పోలేక స్తంభించిపోయే ప్రమాదం ఉన్నది. శ్రామికుల ఉత్పాదక శక్తి వ్యవసాయంలో కంటె పరిశ్రమలలోనే ఎక్కువన్న దాన్నిబట్టి కూడా సత్వర పారిశ్రామిక అభివృద్ధికిగల అవసరం వ్యక్తమవుతున్నది.

రోజు రోజుకూ పెరుగుతున్న జాగితం అవసరాల నెదుర్కొనేందుకు చిన్న చిన్న ఉత్పత్తిదాయకమైన యూనిట్లకు గుజ్జు సప్లయి చేయడానికి గామ తృతీయ ప్రణాళికా కాలంలో రాజమండ్రి జాగితం మిల్లులను విస్తరింప జేయాలని సంకల్పించబడింది. ఈ మిల్లులకు యంత్ర సామగ్రిని సప్లయి చేసేందుకై 1960 నవంబరులో ఒప్పందం కూడా కుదిరింది. నూతన యంత్రాగారం నెలకొల్పటం, ఉత్పత్తి ప్రారంభించటం 1962 మధ్యకల్లా జరుగవచ్చు. ప్రస్తుతం రోజుకు పదిటన్నులున్న యీ మిల్లుల ఉత్పత్తి అప్పుడు రోజుకు 70-75 టన్నులకు హెచ్చుతుంది కొత్త యంత్ర సామగ్రికి 290 లక్షల రూపాయలు వ్యయమవుతుంది. నిజామాబాదులో బాగాస్ నుంచి రోజుకు 100 టన్నుల జాగితాన్ని ఉత్పత్తి జేసే ఫ్యాక్టరీ స్థాపన గురించి కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

"లోపెంపరేచర్ కార్బొనైజేషన్" కర్మాగారాన్ని నెలకొల్పటానికి ప్రభుత్వం ఒక పథకాన్ని తయారు జేసింది. కొత్తగూడెం, తాండూరు బొగ్గులోని లోపెంపరేచర్ కార్బొనైజేషన్‌పై పరీక్షలు ఫలప్రదంగా ముగిశాయి. ఇక్కడి బొగ్గులో నుని ఎక్కువభాగం లభ్యమవుతుంది. కనుక ఇది ఆర్థికంగా లాభదాయక మవుతుంది.

రాష్ట్రంలో చర్మ పరిశ్రమాభివృద్ధికై తృతీయ ప్రణాళికలో ప్రభుత్వం ఒక కోటి రూపాయలను కేటాయించింది. కేంద్ర చర్మ పరిశోధనా డైరెక్టరు డాక్టరు నాయుడమ్మ అధ్యక్షతన ఒక చట్టబద్ధమయిన బోర్డును ఏర్పరిచే విషయాన్ని ప్రభుత్వం తీవ్రముగా పరిశీలిస్తున్నది.

సింగరేణి దక్షిణానికి బొగ్గులఖని. ఇక్కడ ఏటా 20 లక్షల టన్నుల బొగ్గుకు పైగా ఉత్పత్తి అవుతున్నది. ఈ పరిశ్రమ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యక్ష ఆజమాయిషీ క్రింద ఉన్నది. దీని వాటాలలో 49 శాతం కేంద్ర ప్రభుత్వానిది. సంవత్సరానికి 26.5 లక్షల టన్నులఉత్పత్తి జేయాలన్నలక్ష్యాన్ని 1961 మార్చి నాటికి చేరుకోగలమని నిర్వహణాధికారులు ఆశిస్తున్నారు.

తృతీయ ప్రణాళికాంతానికి సింగరేణి గనుల ఉత్పత్తిశక్తి 26 లక్షల టన్నుల నుంచి 60 లక్షల టన్నులకు పెరుగుతుంది. ఇందునిమిత్తమై ఈ కంపెనీకి రు. 12.5 కోట్లు ఇవ్వడానికి కేంద్రం సమ్మతించింది. గనులు ఇంకా లోతుగా త్రవ్వేట్లయితే యీ మొత్తం ఇంకా హెచ్చించే అవకాశం కూడా ఉంది.

రామగుండంలో యీ మధ్యనే ఒక కొత్తగనికి ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రాంతాన తృతీయ ప్రణాళిక క్రింద తెరువదలచిన ఎనిమిదింటిలో యీ గని ఐదవది. ఈ గనులన్నింటిలో నాణ్యమైన బొగ్గు 1600 లక్షల టన్నులుంటుందని అంచనా.

కొత్తగూడెంలో ఒకటి, విశాఖపట్నంలో ఒకటి-మొత్తం 2 ఎరువుల కర్మాగారాలు ప్రైవేటు రంగంలో రాబోతున్నాయి. భూమి సారాన్ని పెంచటంలోనూ, అధిక ఆహారోత్పత్తిలోనూ ఎరువులకున్న ప్రముఖస్థానాన్ని యీనాటికి అర్థంచేసుకోవటం జరిగింది. ఈ రాష్ట్రంలో ఎరువుల గిరాకీ నానాటికి పెరుగుతున్న దాన్నిబట్టి, మన వ్యవసాయదారులు యీవిషయంలో ఎంత శ్రద్ధకనబరుస్తున్నదీ దోస్తకమవుతున్నది. రాష్ట్రంలో రసాయనిక ఎరువులకున్న గిరాకీ 50 శాతం వరకయినా తీర్చుకోటానికి ఇంత వరకు సాధ్యపడలేదు. ప్రైవేటు రంగంలో వస్తున్న యీ రెండు కర్మాగారాలవల్ల ఇక రాష్ట్ర అవసరాలు చాలావరకు తీరగలవు.

సనత్‌నగర్‌లో మందుల కర్మాగారం

సనత్ నగర్‌లో మందుల కర్మాగారాన్ని నెలకొల్పటానికి కేంద్రప్రభుత్వము నిర్ణయించింది. తృతీయ ప్రణాళికాకాలంలో సహకార రంగానమరికొన్ని పంచదార ఫ్యాక్టరీలు పనిప్రారంభిస్తాయి వీటికప్పుడే లైసెన్సులు మంజూరు చేయటంకూడా అయిపోయింది.

రాష్ట్రంలో భారీ, మధ్యరకం పరిశ్రమల అభివృద్ధికి ఒక ప్రణాళికను తయారుచేసి తోడ్పడేందుకై పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్‌ను ప్రభుత్వము ఏర్పరిచింది. ప్రారంభంలో యీ కార్పొరేషను పెట్టుబడి ఒక కోటి రూపాయలు. తరువాత యీ మొత్తం 8 కోట్లకు పెరుగుతుంది. లఘుపరిశ్రమల అభివృద్ధికి వేరే కార్పొరేషన్‌ను ఒకదాన్ని ప్రభుత్వం స్థాపించబోతున్నది. ఈ కార్పొరేషను భారత కంపెనీల చట్టంక్రింద ఒక కంపెనీగా రిజిస్టరు చేయబడుతుంది. ఆరంభదశలో దీని పెట్టుబడి 50 లక్షల రూపాయలు.

1960 జూన్‌లో రాష్ట్రంలో కొత్తగా రెండు పారిశ్రామిక వాడలను తెరిచాం. 22.88 లక్షల రూపాయల వ్యయంతో నిర్మింపబడిన విజయవాడ పారిశ్రామిక వాడను 1960 జూన్ 14 వ తేదీన కేంద్ర పరిశ్రమల మంత్రి ప్రారంభించారు. ఆయనే అమరునాడు పరంగల్లులో మరొక పారిశ్రామిక వాడకు ప్రారంభోత్సవం జరిపారు. దీని స్థాపనకయినఖర్చు 11.28 లక్షల రూపాయలు. హైదరాబాదుకు సమీపములోని సనత్‌నగర్ పారిశ్రామికవాడ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా రూపొందింది. ఉదాహరణకు, యీమధ్య శ్రీనగర్‌లో

శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ ఖాన్ మతి మొదలగు మంత్రతంత్ర వ్యాధులు నన్నింటిని నయంచేయగలరు. జేరోన్ దబీర్ పురా కాలిమిస్త్రీ వద్ద 17-5-111 నెంబరు ఇంటిలో వీరినికలియవచ్చును. ఇట్టి వ్యాధులు సోకినవారికి వీరు ఉచితముగా వైద్యము చేయగలరు. యు. పి. గవర్నర్ శ్రీ బి. రామకృష్ణారావు ఆంధ్రప్రదేశ్ హోంశాఖామంత్రి శ్రీ ఎం. నరసింగరావు, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మున్నగువారి నుండి ప్రశంసాపత్రాల పొందారువీరు.

బాధాకరమును హేయకరము అగు

తామర ఇతర చర్మ

వ్యాధులను పోగొట్టుకోండి

శరీరమంతటా అవి పాకిపోవచ్చు

తామర, దీపబు, దురదలు, పేహ తామరలు వంటివి అంటువ్యాధులు. కుటుంబంలో ఇతరులకుకూడా రావచ్చు. అమృతాంజన్ లిమిటెడ్ వారి తామరమందు అట్టి చర్మవ్యాధులను శీఘ్రముగా నిరపాయకరంగా నివారించును. అమృతాంజన్ లిమిటెడ్ వారి తామరమందు రుద్ది ఒకటి ఎప్పుడూ ఇంట్లో అందుబాటులో ఉంచుకోండి.




అమృతాంజనము

లిమిటెడ్ వారి

తామరమందు

అమృతాంజన్ లిమిటెడ్

14/15, లజ్ చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1; న్యూ ఢిల్లీ-1

IWT.AM-R1168 Reg.

ప్రకటన

మెసర్స్, హైదరాబాద్ ఇండస్ట్రియల్ అండ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కంపెనీ (హైదరాబాద్) లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు చే ఇందు మూలమున తెలియజేయుట ఏమనగా.

(1) కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. కె. షాము యొక్క నెలవారి ప్రతిఫలము ఉస్మానియా సిక్కా రు. 500/- నుండి రు. 600/- హెచ్చించి 1-8-1951 నుండి అమలు జరుపనైనది.

(2) కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. కె. షాము యొక్క నెలవారి ప్రతిఫలము ఐ. జి. రు. 515/- నుండి 665కు హెచ్చించి 1-4-1952 నుండి అమలు జరుపనైనది.

అవసరమైన దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వ అనుమతి కొరకు పంపించబడుచున్నవి. మరియు కంపెనీ చట్టపు 311 సెక్షన్ ప్రకారము కంపెనీ వాటాదార్లందరకు ఇందు మూలమున తెలియజేయడమైనది.

దివాన్ దేవిడి వద్ద వేలం

19-2-61 ఆదివారము ఉ॥ 10-00 గం॥

పంపులలో 30 & 10 H. P. 3 పిటర్ డీసెల్ ఇంజనులు పంపులలో విక్రో, డగుల్స్ పెట్రోల్ ఇంజనులు 2, ఒక హన్స సెంట్రిఫిగల్ పంప్, డీసెల్ ఇంజనుతో 5 KW డీసెల్ జనరేటింగ్ సెట్ రెండు వించస్ 2 టన్నుల శక్తిగలవి. హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి సంబంధించిన పెద్ద మొత్తములోగల కొయ్య, ఐరన్ సామగ్రి రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, జింక్ షీట్లు, ఇనుప కమ్ములు, గర్డర్లు, నిర్మాణపు ఇతర సామగ్రి, పోలీసు క్వార్టర్లకు సంబంధించినవి ఫర్నీచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్ళు, గృహాలంకరణ వస్తువులు.

ఫిబ్రవరి 18 వ తేదీ తరిఖ

కె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్, ఫోన్: 5111.

18 వ సంయుక్త వారము

విఠల్ ప్రొడక్షన్స్ వారి

కనకదుర్గ పూజా మహిమ

విజయలక్ష్మి-అమీర్‌పేట్.

నేడు 2 ఆటలు: 6-00, 9-30

2 వ వారము: తీరందాజ్ సిటీ భారత్‌టాకీస్
సిర్పూర్. రాయచూర్. మహబూబ్‌నగర్.

—పూర్ణా విడుదల.

## నగర వార్తలు

### నీటిసరఫరా నిలిపివేత

లొంగులకుంట రిజర్వాయరు వద్ద కొన్ని అత్యవసర పనులు చేపట్టబడుతున్నందువల్ల హైదరాబాదు నగరంలోని దిగువ పేర్కొన్న ప్రదేశాలకు 1930 ఫిబ్రవరి 16వ తేదీ ఉదయం 10 గంటలనుంచి అమర్నాడు ఉదయం 5గంటలవరకు నీటిసరఫరానిలిపివేయబడుతుంది. కాబట్టి యీప్రదేశాలలో నివసిస్తున్నవారు ఆరోజులలో తమ అవసరాలకు సరిపడే నీటిని ముందుగానే నిలువచేసి వుంచుకోవలసిందిగా విజ్ఞప్తి చేయబడుతున్నది:-

1. బాండుమాస్టర్ లైన్, 2. ఉరుదూ గల్లీ, 3. కూచే అబ్దుల్ రజాక్, 4. హిందూస్తానీగల్లీ, 5 జామ్‌బాగ్, 6. మహాబూబ్‌పురా, 7. గౌలీగూడ, 8. అప్జల్‌గంజ్, 9. మహారాజ్‌గంజ్, 10. కిషన్‌గంజ్, 11. ముక్తార్‌గంజ్, 12. గల్లీలగూడ, 13 ముక్తర్‌పురా 14 ఉస్మాన్ సాహి, 15 అక్బర్బాజార్, 16. వైద్యకళాశాల, 17. కోబుగూట 18 హనుమాన్ టేకిడి, 19. బొగ్గులకుంట 20. ఆబిడ్ రోడ్డు, 21. నిజాంసాహి రోడ్డు, 22. ముల్దార్ బాగ్, 23. మోజంజాహి మార్కెట్, 24. తుల్జాగూడ, 25. కూచే అబ్దుల్ ఖయూమ్, 26 కూచే సుయామహాల్, 27. కుచే దాదేసాహిబ్, 28. రిసాలా-ఎ-అబ్దుల్లా 29. శంకర్ బాగ్, 30. తోప్‌ఖానా, 31. సిద్ధిఅంబర్ బజార్, 32. ఉస్మాన్‌గంజ్, 33 ఫీల్కానా, 34 బ్రాహ్మణవాడ, 35. పఠాన్‌వాడ, 36. కోల్సావాడ, 37. బేగంబజారు. 38. ఉస్మానియా ఆసుపత్రి.

### అఖిలభారత పశుప్రదర్శన

హైదరాబాదు నగరమున మార్చిలో నిర్వహణ

హైదరాబాదు, ఫిబ్రవరి 15

హైదరాబాద్ నందలి పారిశ్రామిక ప్రదర్శన మైదానములో మార్చి 5 నుండి 12వరకు అఖిలభారత పశుప్రదర్శన జరుగగలదు. ఆదేస్థలములో మార్చి 9నుండి 11వరకు కోళ్ళ ప్రదర్శన కూడ నిర్వహింపబడుతుంది. ఈరెండు ప్రదర్శనలకై ఎంట్రీలను స్వీకరించు తుదితేది ఫిబ్రవరి 20 అని ప్రకటించబడినది. ప్రదర్శనల వివరాలతో కూడిన ఎంట్రీపత్రములను ఫిబ్రవరి 20 లోగా న్యూఢిల్లీ జాతీయ పశుసంఘ కార్యదర్శికి అందజేయాలి. ఆతర్వాత పశువుల ఎంట్రీ ఒక్కంటికి రు. 5 మరియు కోళ్ళ ఎంట్రీకి రు 2 చొప్పున రుసుము చెల్లించినచో ఫిబ్రవరి 23వరకు స్వీకరించబడును. ఫిబ్రవరి 28 తర్వాత ఎంట్రీలు స్వీకరించబడవు. ఫిబ్రవరి 21 తర్వాత పోస్టు ఎంట్రీలను జాతీయ పశుసంఘ కార్యదర్శి, ప్రదర్శనమైదానము ముర్రం జాహిరోడ్డు, హైదరాబాద్‌నకు పంపవచ్చును.

### యూనివర్సిటీ మహిళాకళాశాల

క్రీడోత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15

యూనివర్సిటీ మహిళా కళాశాలలో యీనెల 11 న జరిగినక్రీడోత్సవాలలో విద్యార్థినులు, అధ్యాపక బృందం పాల్గొని జయప్రదం చేశారు.

ముఖ్య అతిథిగా కార్యక్రమాలలో పాల్గొనుటకు వచ్చిన శ్రీమతి ఎల్. ఎన్. గుప్తను ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ దేవి సభికులకు పరిచయం చేస్తూ ఆమె నిర్వహించిన వివిధ కార్యక్రమాలను వివరించారు. శ్రీమతి గుప్త, సాంఘిక సంక్షేమ వ్యవహారాల పట్ల చూపుతున్న శ్రద్ధాసక్తులను పేర్కొంటూ యీ కార్యక్రమానికి వచ్చినందుకు డా॥ శ్రీదేవి అభినందనాలు తెలిపారు.

నెట్‌బాల్ పోటీ విల్‌బారో రేస్, బ్యాలెన్స్ - రేస్ మొదలయినవి జరిగాయి. చివరిదానిలో శ్రీమతిగుప్తా డా॥ శ్రీదేవి పాల్గొన్నారు.

అల్పాహారవిందు పూర్తిఅయిన మీదట కళాశాల కెప్టెన్ జరైన్ టాబ్ సంస్థవార్షికనివేదిక అందచేశారు. శ్రీమతి గుప్తా బోటీలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానం చేశారు. ——

### మోహన్ సామంత్ చిత్రలేఖన ప్రదర్శనం

న్యూయార్కు, ఫిబ్ర 15

భారతీయ కళాకారుడు మోహన్ సామంత్ లిఖించిన చిత్రాలను ఇక్కడ ఫిబ్రవరి 13 వ తేదీనుంచి ప్రదర్శిస్తున్నారు. అమెరికాలో ఆయనచిత్రాలను ప్రదర్శించటాని కిదే తొలిసారి.

మార్చి 4 వ తేదీవరకూ ఇక్కడి వరల్డ్ హౌస్ గ్యాలరీలో జరిగే ఈ ప్రదర్శనలో 14 కాన్వాసు చిత్రపటాలు, ఒక శిల్ప కళాఖండం ఉంటాయి. వీటినన్నిటినీ గత రెండేళ్లలో సామంత్ అమెరికాలో ఉండిలిఖించారు.

### గిండీ ఇంజనీరింగ్ కాలేజి

ఇంజనీరింగ్ టీచర్లకు శిక్షణ గరపే టి. సి. ఎం. కార్యక్రమం

మద్రాసు, ఫిబ్ర 15

ఈ మధ్య ఇద్దరు అమెరికన్ విద్యావేత్తలు మద్రాసులోని గిండీ ఇంజనీరింగు కాలేజీని సందర్శించారు. ఈ రాష్ట్రంలో ఇంజనీరింగు విద్యాభివృద్ధి విషయంలో వీరి రాకకు మంచి ప్రాధాన్యత ఉన్నది.

వీరిద్దరు-మిషిగన్ స్టేట్ యూనివర్సిటీ ఇంజనీరింగు కాలేజి డీన్ జాన్ డి. రైడర్, ఈయన అసిస్టెంటు హుర్రేస్ సి. కింగ్, గిండీ ఇంజనీరింగు కాలేజీలో జూన్ నుంచి కనీసం ఒక సవత్సరం పాటు ఇంజనీరింగు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నడపటానికి రానున్న నలుగురు అమెరికన్ ప్రొఫెసర్ల బృందానికి ముందు ఏర్పాట్లు చేయటానికి ఇక్కడికి వచ్చారు. ఈ కాలేజీలో ఈ ప్రొఫెసర్ల బృందం మూడేళ్ల పాటు ఉండవలసి ఉన్నది. వీరు బోధించేపాఠ్యాంశాలను గురించి ఇంకా వెల్లడించటం జరగలేదు.

డీన్ రైడర్, డాక్టర్ కింగ్, గిండీ కాలేజీ అధ్యాపక బృందంతో రోజల్లా చర్చలు జరిపారు. కళాశాల లేబరేటరీలను, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఈ విధంగా వచ్చే జూన్‌లో ఇక్కడికి రానున్న మిషిగన్ ప్రొఫెసర్ల బృందానికి ప్రాథమిక ఏర్పాట్లు చేశారు. ——

### భారతదేశంనుంచి పట్టువస్త్రాలు

బ్రిటన్‌కుఎగుమతుల పెరుగుదల

లండన్, ఫిబ్ర 15

బ్రిటన్‌లో పట్టువస్త్రాల వాడకం మళ్ళీ ఎక్కువకావడంతో గతమూడు సంవత్సరాలలో భారతదేశంనుంచి బ్రిటన్‌కు పట్టు వస్త్రాల ఎగుమతి మూడురెట్లు పెరిగినది. 1960లో 11నెలల్లో మొత్తం 88,771 చదరపు గజాల పట్టువస్త్రాలు ఎగుమతి అయినయ్ భారతదేశంనుంచి బ్రిటన్‌కు.

బ్రిటన్‌లో పట్టువస్త్రాలవాణిజ్యం దినదిన ప్రవర్ధమాన మవుతుందన్నాడు లండన్ పట్టుకేంద్రం శాఖకు ఒక ఉద్యోగి. మహిళల దుస్తులకేకాదు పురుషుల "స్కైలర్" పర్దులకూకూడా పట్టువస్త్రాలను వాడుతున్నారు. నూలువస్త్రాలంటే లండన్‌లో అభిమానం తగ్గుతోంది. పట్టువస్త్రాల దర్జా- విలువ సంగతి అటుంచి అది వాటిలో ప్రత్యేకత కలదనుకోడం ఎక్కువైనదనిచెప్పారు. యువకులలో మరీ ఎక్కువగా కనిపిస్తోంది యీ సరదా. పట్టువస్త్రాల గిరాకి ఈయేడు ఇంకా ఎక్కువవుతుందంటున్నారు.

### కరీంనగర్‌లో చేనేత సప్తాహం

కరీంనగర్, ఫిబ్ర 15

8 వ అఖిలభారత చేనేత సప్తాహము ఫిబ్రవరి 12 న కరీంనగర్ కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు అధ్యక్షతన ప్రారంభింపబడినది. కరీంనగర్ సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రార్ శ్రీ తురాబుల్ హసన్ కరీంనగర్ జిల్లా చేనేత ప్రగతిని గూర్చి వివరించారు. సహకార సంఘాల సబ్ రిజిస్ట్రార్ శ్రీ వెంకటరెడ్డి, పౌర సంబంధాల అధికారి శ్రీ ఎం. రాంరెడ్డి, తదితరులీ సందర్భమున ఉపన్యసించారు. అఖిలభారత చేనేత సప్తాహ పోటీలందు ప్రథములుగా వచ్చిన విద్యార్థులకు కలెక్టర్ వి. ఏ శ్రీ రాజారాం కరన్ బహుమతులనిచ్చారు. ఈ సందర్భమున ఒక వినోద కార్యక్రమముకూడ ఏర్పాటు చేయబడినది. కరీంనగర్ సబ్ రిజిస్ట్రార్ శ్రీ దామోదర్ రావు ధన్యవాదాలతో సభ సమాప్తమైంది.

### నాగార్జునసాగర్ కార్మికుల తృతీయ వార్షిక సమావేశం

నాగార్జునసాగర్, ఫిబ్ర 15

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్మికుల, ఉద్యోగుల సంఘము తృతీయ వార్షిక సమావేశమునకు ఫిబ్రవరి 25 న సాయంత్రం 6 గంటలకు డాం ప్రాంతముననున్న క్రీడాస్థలిలో కార్మికమంత్రి శ్రీ ఎన్. రాంచంద్రారెడ్డి ప్రారంభోత్సవం జరుపుతారు. ఫిబ్రవరి 26 న కూడ సమావేశం కొనసాగుతుంది. ——

### ఆంధ్ర విజ్ఞాన గ్రంథాలయ వార్షికోత్సవం

సదాశివపేట, ఫిబ్ర 15

ది. 19-2-61 ఆదివారం ఉదయం గం. 10లకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ యుతకొండా వెంకటరంగారెడ్డిగారి అధ్యక్షతన ఆంధ్ర విజ్ఞాన గ్రంథాలయ వార్షికోత్సవమునుపురస్కరించుకొని 7 రోజులు సప్తాహముగా ఆయుర్వేద, ఆరోగ్య ప్రచారక సభలు జిల్లాలంతటా జరుపవలెనని, తాలూకా మండలులు తమ ప్రాంతీయ స్థితిననుసరించి కార్యక్రమము తయారుచేసి ఫిబ్రవరి 20వ తేదినాటికి పంపవలెనని యేకగ్రీవముగా తీర్మానించారు

### ఇల్లెందు మున్సిపాలిటీచే భూముల మంజూరీ

ఇల్లెందు, ఫిబ్ర 15

సింగరేణి కాలరీస్ కంపెనీవారు తమ భూమి మున్సిపాలిటీ ఏరియాలో వున్నదని ఆ ప్రాంతమును తిరిగి తమకు స్వాధీన పర్చాలని ఒక నోటీసు అడ్వకేటు శ్రీ టి. వెంకటస్వయ్య బి. ఎ. ఎల్. ఎల్. బి. గారిచేయిప్పించారు భూమి తగాదా నోటీసును ది. 9-2-61 నాటి మున్సిపాలిటీ సమావేశంలో విచారించి గట్టిగా తృణీకరిస్తూ వారు స్వాధీన పర్చాలని కోరిన స్థలాలను ప్రజలకు విక్రయించుట కూడా జరిగినది. మున్సిపాలిటి నుండి ఖరీదు చేసిన భూమి యజమానులకు సింగరేణికాలరీస్ కంపెనీవారు నిర్మాణ కార్యక్రమములు తక్షణం ఆపుచేయాలని నోటీసులు యిస్తున్నారు. యీ తగాదా వలన ప్రజలకు నష్టములు కలుగు పరిస్థితులు ఏర్పడుచున్నవి. త్వరలో యీ వ్యవహారాలపై కోర్టుకు కంపెనీవారు వెళ్ళి కోర్టు ద్వారా ఉత్తరువులను తీసుకొని స్వాధీన పరచుకోవాలని చూస్తున్నారు. ఆప్రాంతములో కంపెనీవారు కార్మికుల నిమిత్తం గృహములను కట్టించుటకు నిర్ణయించుకొన్నట్లు తెలుస్తుంది.

### వేడెక్కుతున్నప్రపంచం

మెడ్ ఫర్డ్ (మేసచుసెట్స్), ఫిబ్ర 15

ప్రపంచం ఉష్ణోగ్రత అధికమవుతున్నదని టఫ్ట్స్ యూనివర్సిటీ వాతావరణ శాస్త్రజ్ఞుడు వెల్లడిచేశాడు. రెండు అర్ధశతాబ్దాల కాలాల్లో అంటే 1851 మొదలు 1905 వరకూ, 1901 మొదలు 1950 వరకు ప్రపంచవ్యాప్తంగా నలుప్రదేశాల్లోగలశీతోష్ణ పరిస్థితుల తెక్కలను డాబ్లు ఐ. స్కెల్ సేకరించారు. మొదటి కాలంకంటే రెండవకాలంలో ప్రపంచంలో వేడి అధికమయినట్లుఆ తెక్కలవలన తెలియవచ్చినదని అన్నారాయన.——

### సర్వేలులో సర్వోదయ శిక్షణ శిబిరం

మార్చి 12 న రాష్ట్రగవర్నర్ చే ప్రారంభం

హైదరాబాదు, ఫిబ్ర 15

నల్గొండ జిల్లా సర్వేలులో మార్చి 12 నుంచి 8 రోజులు పాటు సర్వోదయ కార్యకర్తలకు శిక్షణా శిబిరము నిర్వహింపబడును. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ధీంసేన్ సచార్ యీ శిబిరమునకు ప్రారంభోత్సవముచేస్తారు. వివిధ జిల్లాల నుండి దాదాపు 100 మంది కార్యకర్తలుశిక్షణలోపాల్గొనవచ్చని ఆశింపబడుచున్నది. ప్రముఖ సర్వోదయ నాయకులు, మంత్రులు, తదితరులుఅందు ఉపన్యాసములివ్వనున్నట్లు తెలియుచున్నది. ——

శ్రీ అళ్వార్ స్వామిమృతికి శ్రీ అజయఘోష్ సంతాపం

హైదరాబాదు, ఫిబ్ర 15

శ్రీ అళ్వార్ స్వామి అకాలమరణమునకు విచారిస్తూ భారతకమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీప్రదేశ్ కౌన్సిల్‌కు సానుభూతి సందేశము అంపారు.

ప్రసిద్ధ రచయిత, సాంఘిక కార్యకర్తఅయిన శ్రీ అళ్వార్ స్వామి పార్టీ, రాజకీయప్రమేయాలులేకుండా సమస్త జనుల ఆదరమునకు పాత్రులైవారని ఆ సందేశంలో ఉంది.

### విజయవాడలో "అమెరికా ప్రెసిడెంట్ ఎన్నిక" ప్రదర్శనం

విజయవాడ, ఫిబ్రవరి 15

విజయవాడలోని రామమోహన్ గ్రంథాలయంలో పార్లమెంటుసభ్యులు శ్రీనార్ల వెంకటేశ్వరరావు ఫిబ్రవరి 14 మంగళవారం సాయంత్రం అమెరికా ప్రెసిడెంట్ ఎన్నిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు.

ఈప్రదర్శనాన్ని విజయవాడలోని భారత అమెరికాసాంస్కృతిక సంఘం మద్రాసు అమెరికా సమాచార కార్యాలయంకలిసి ఏర్పాటుచేశాయి. ఈప్రారంభోత్సవసభకు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటి చైర్మన్ శ్రీ జి. సుబ్బరాజు అధ్యక్షత వహించారు. మద్రాసు అమెరికా సమాచార కార్యాలయము కల్చరల్ ఆఫీసరు తామస్ ఎస్. క్లీవ్‌లాండ్ కూడా ప్రసంగించారు. ——

### గుంటూరుజిల్లా ఆయుర్వేద మహాసభలు

గుంటూరు, ఫిబ్రవరి 15

శ్రీ శిరిపురపు శేషుమాధవరావు గారి అధ్యక్షతను జరిగిన గుంటూరు జిల్లా మండలి అత్యవసర కార్యనిర్వాహకవర్గ సభలో మార్చి మొదటివారములో జిల్లామహాసభలు జరుపవలెనని. మార్చి 3వ తేది శ్రీ డా॥ లక్ష్మీపతిగారి 62వ జన్మదినోత్సవమునుపురస్కరించుకొని 7 రోజులు సప్తాహముగా ఆయుర్వేద, ఆరోగ్య ప్రచారక సభలు జిల్లాలంతటా జరుపవలెనని, తాలూకా మండలులు తమ ప్రాంతీయ స్థితిననుసరించి కార్యక్రమము తయారుచేసి ఫిబ్రవరి 20వ తేదినాటికి పంపవలెనని యేకగ్రీవముగా తీర్మానించారు

### ఉప్పునీటినిమంచినీరుగా మార్చేకొత్తబట్టీవిధానం

న్యూయార్క్, ఫిబ్ర 15

సముద్ర జలాన్ని ఉప్పువిరిచి మంచినీరుగా మార్చటానికి నూతనముగా కనిపెట్టబడిన విధానం చాలా సులభమయినదని పరీక్షల మూలముగా తేలిందని జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ వెల్లడి చేసింది.

అమెరికా ఆంతరంగిక నౌకాశాఖ మంజూరు చేసిన గ్రాంట్ల సహాయంతో ఆ సంస్థ ఈ నూతన విధానాన్ని అభివృద్ధి చేసింది. ఆబట్టిపెట్టే విధానాన్ని నౌకలో వినియోగిస్తే, ప్రస్తుతంవాడుకలో ఉన్న బట్టీ యంత్రాలు ఆకర్షించే స్థలంలో సగం మాత్రమే ఆకర్షిస్తుందని బరువు కూడా సగమేఉండగలదనీ వారు చెప్పారు. భూమిపైన ఉపయోగిస్తే చాల తక్కువ ఖర్చుతో ఉప్పు విరిచే వీలౌతుదన్నారు.

ఈ నూతన పద్ధతి మూలముగా ప్రతి పది లక్షల యూనిట్ల నీటికి ఒక పౌలుకు లోపుగా కూడా ఉప్పు లేని మంచినీరు రాగలదని లేదా ప్రతి 100 పౌన్లు సముద్ర జలంనుంచి 42 పౌన్లు మంచినీరు రాగలదని 100 గంటలకు పైగాజరిగిన పరీక్షల ఫలితముగావిశదమయింది.

"స్వచ్ఛత చాల తక్కువగా ఉండే సముద్రజలం కాచే పద్ధతిని ఇప్పుడు మానేశాము. మురగలు లేని బట్టీ పట్టటం వలన ఖనిజ కణాలు పైకి రాక అతి స్వచ్ఛమయిన మంచినీరు తయారవుతుంద"ని ఆ కంపెనీ అధికారులు నూతన విధానాన్ని వర్ణించారు.

ఈబట్టీ విధానములోని ఇవాపరేటరులో ఒక దానిలో ఒకటి ఇమడ్చబడిన రెండు గొట్టాలను నిలువున బిగిస్తారు. సముద్ర జలాన్ని పంపబడిన పాత్రలో నెమ్మదిగా తిరుగుతూండే తుడుపుడు రెక్కలు లోపలి గొట్టంలోని లోపలి వైపున తమ్రపు నీటిని అంగుళంలో వెయ్యింట ఒక వంతు మందాన ఉండేటట్టు విస్తరింపజేస్తవి.

నీటిని ఆవిరివలన కలిగిన వేడిపై గొట్టంలో ప్రవహిస్తూ ఆ సముద్రపు నీటిని ఆవిరిగా మారుస్తుంది, స్వచ్ఛమైన నీరు ఆవిరి రూపములో ఆగొట్టంలోనించి వేరే గొట్టంలోనికి వెళ్ళుతుంది. అడుగున మిగిలిపోయిన ఉప్పును బయటకు లాగేస్తారు.

### ఇన్సూర్ చేయనిఉపాధ్యాయుల వేతనముల నిలిపివేత

కరీంనగర్, ఫిబ్ర 15

స్టేటు లైఫ్ ఇన్సూరెన్స్‌పట్టాపొందని ఉపాధ్యాయుల 1961 జనవరి వేతనములు పాఠశాలల డిప్యూటి ఇన్స్‌పెక్టరు నిలిపివేయుటచే కరీంనగర్ సమితి ఉపాధ్యాయులు ఆందోళన చెందియున్నారు. 11-12-1961 నాడు జరిగిన కరీంనగర్ సమితి ఉపాధ్యాయ సంఘ కార్యవర్గము ఈ విషయమును చర్చించి ఉన్నతాధికారులకు నివేదింపనిశ్చయించింది. ప్రతి నెలవేతనములు సకాలమునకు ఇవ్వబడకపోవుట, ఇంక్రిమెంట్లు, బకాయాలు సకాలమునకు చెల్లింపబడకపోవుట మొదలగు ఇబ్బందులు కరీంనగర సమితి ఉపాధ్యాయులకు సర్వసాధారణమై పోయినవి. ఈ విషయములను గురించి కూడా ప్రతినిధ్యము నలుప కార్యవర్గం నిశ్చయించినది.

### యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ వైమానిక దళ ప్రధాని

హైదరాబాదు, ఫిబ్ర 15

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ వైమానికదళసర్వ సేనాని, ఎయిర్ మార్షల్ ఎమ్. సిద్కీ మహమూద్ నిన్నమధ్యాహ్నం హైదరాబాద్‌కువచ్చారు. బేగంపేట విమానాశ్రయములో ఆయనకు సైనిక వందనం సమర్పించబడింది. భారతదేశంలో ఆయన రెండువారాల పాటు పర్యటనజరుపుతారు.

### పవన మందిర ప్రారంభోత్సవం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 15

సికింద్రాబాద్ శ్రీసాయి లైబ్రరీలో ఒక్క అణాతో ఇంగ్లీషు,హిందీ ఉర్దూ, తెలుగు, తమిళ పుస్తకాలు చదువగల అవకాశాన్ని వినియోగించుకోండి.

### కళల ఆరాధించినవారు, పోషించినవారు

దివ్యులు

కలువకుర్తి సభలో శ్రీ నటరాజ రామకృష్ణ ప్రసంగం

కలువకుర్తి, ఫిబ్రవరి 15

ఈ మధ్య కలువకుర్తి విద్యార్థులు తమ పాఠశాలా దినోత్సవము జరుపుకొన్న సందర్భంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని 5 వ తేదీ రాత్రి 8 గంటలకు కవి సమ్మేళనము జరుపుకొనిరి. 6 వ తేదీ సా॥ శ్రీ జి. భానుమూర్తి డి.యి.ఓ. గారు విద్యార్థులకు బహుమతి ప్రదాన మొసగిరి.

అనంతరము శ్రీ నటరాజ రామకృష్ణగారి భరత నాట్య ప్రదర్శనము యేర్పాటు చేయబడెను. సుప్రసిద్ధ నాట్యాచార్యులు శ్రీ నటరాజ రామకృష్ణగారినీ; ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ కార్య నిర్వాహక సభ్యుడూ "నృత్య నికేతన్, కార్యదర్శి అయిన శ్రీ బి. కృష్ణమరాజుగారినీ శ్రీ ముకురాల రామారెడ్డి సభికులకు పరిచయంచేశారు. పిదప శ్రీ నటరాజుగారు పుష్పాంజలిచేసభావందనముచేసి, వివిధ భంగిమలతో కథక్, మణిపురి, కూచిపూడి, తదితర భారతీయ నృత్యరీతులను ప్రదర్శించి, వివిధ హస్తముద్రలు చూపి, లయగీతులతో లాస్యతాండవములూ, జానపద వృత్తులూ, అయారసభావానుగుణ్యముగా ఆడి పాడి ఆబాలగోపాలము నానంద పరవశుల జేసిరి. ప్రేక్షకులు నాట్యశాస్త్ర పరిచయము లేని పల్లియులైననూ ఆహార్య మేదియు లేకున్ననూ శ్రీ నటరాజుగారి ప్రతిభాజన్యమైన భావ ప్రకటనా సామర్థ్యమువలన అందరు ఆనందముద్రను పీడక ప్రదర్శనమును తిలకించి పులకించి ప్రశంశించిరి. తర్వాత విద్యార్థిసంఘమువారు శ్రీ నటరాజుగారిని యథాశక్తి సన్మానించి స్రక్చందన తాంబూలాదులొసగి తమ సహృదయతను వెల్లడించిరి. కృతజ్ఞతలతో సభ ముగిసెను. ——

### మలక్‌పేట కాలనీ ప్రభుత్వ ఉద్యోగుల ఇబ్బందులు

మలక్‌పేట కాలనీలో కొన్ని వందలమంది ప్రభుత్వోద్యోగులున్నారు. వీరిలో కనీసం 600 మంది నాన్ ఆర్. టి. సి. పాస్ హోల్డర్లు కలరు. వీరికి ఉన్న నాలుబస్సులయినా సకాలంలో అందక ప్రతిరోజు అవస్థ అవుతున్నది. ఈరోజు కాలనీనుండి సెక్రటేరియట్‌కు పదయాత్ర చేస్తూ వీరు వెళ్ళారు. ——

### మోమిన్‌పేట బ్లాక్ సర్‌పంచ్‌లు, ఉప సర్‌పంచ్‌లు

వికారాబాద్, ఫిబ్ర 15

వికారాబాద్ తాలుకాలో గ్రామ పంచాయతి సర్‌పంచుల మరియు ఉపసర్‌పంచుల యొక్క ఎన్నికలు ఈ క్రింది గ్రామాలలో జరిగినవి. వివరములు ఈ విధముగా కలవు:-

మరుపల్లి గ్రామపంచాయతి శ్రీ ఎం. క్రిష్ణారెడ్డి, సర్‌పంచ్, శ్రీ యస్. గుండయ్య. ఉపసరుపంచు. మోమిన్‌పేట గ్రామపంచాయతి, శ్రీ టి.భాజమియాగారు సర్‌పంచు, శ్రీ బి. పాపయ్య హరిజన్ ఉపసరుపంచు. పట్లూరు గ్రామ పంచాయతి, శ్రీ కొశిగ రామయ్య సర్‌పంచు, శ్రీ రాంరావు ఉపసర్‌పంచు, లేకులపల్లి గ్రామ పంచాయతి శ్రీ జి. రాంరెడ్డి సర్‌పంచు, శ్రీ పి. మాణిక్‌రెడ్డి ఉపసర్‌పంచు, బూచన్‌పల్లి గ్రామపంచాయతి శ్రీ సంగప్ప సర్‌పంచు, శ్రీ లాలు రెడ్డి ఉపసర్‌పంచు, ఎన్కతల గ్రామ పంచాయతి, శ్రీ కిష్టారెడ్డి సరుపంచు, నారాయణ్ రె ఉపసరుపంచు.

10వ సంయుక్త వారము!

ఎన్. ఎ. టి. వారి

సీతారామ కళ్యాణమ్

(తెలుగు)

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 5-45, 9-30,

మరియు

రాజరాజేశ్వరి- వరంగల్

సుందర్ - ఖమ్మం

అశోక్ - నిజామాబాద్

ఈస్టుఇండియా విడుదల.

(Trupix)

నేడు

సా॥ 2-30 గంటలకు

ప్రత్యేక మ్యాటినీ

పక్కింటి అమ్మాయి

(తెలుగు)

తా: అంజలి, రేలంగి, వగైరా.

కమల్

హైదరాబాద్.

(Nima)

8 వ సంయుక్త వారము

ఆర్. ఆర్. పిక్చర్స్:

ఇంటికి దీపం ఇల్లాలే

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు,
బి. సరోజ, జగ్గయ్య,
ఇ. వి. సరోజ, రేలంగి, గిరిజ.

సాగర్ అజంతా

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

రామా-వరంగల్

(Trupix) —విజయ విడుదల.

12 వ సంయుక్త వారము

ఎ. వి. ఎమ్స్

బింద్యా

ప్రభాత్

హైదరాబాద్

3 ఆటలు: 2-45, 6-15, 9-30.

అలంకార్

సికింద్రాబాద్

2 ఆటలు: 6-15, 9-30గం॥

—కర్నాటక్ ఫిల్మ్స్ విడుదల.

[Bahar.]

11 వ సంయుక్త వారము

అన్నపూర్ణా వారి

వెలుగునీడలు

దీపక్ శ్రీనివాస్

హైదరాబాద్. వరంగల్.

ఆటలు: 6-0 మరియు 9-30.

(Nima) —నవయుగ రిలీజ్.

## కాంగో వ్యవహారాలలో సమితి జోక్యం వదులుకోవాలి

సోవియట్ ప్రభుత్వ అకాండమీ మాస్కో, ఫిబ్ర 15

అంతర్జాతీయ వ్యవహారాలను తమంత తాము పరిష్కరించుకోడానికి మరొక అవకాశము కాంగో ప్రాంతీయులకు కల్పించేందుకు వీలుగా ఒక నెలరోజులు వ్యవధి యిచ్చి అక్కడ ఆక్రమించివున్న అన్ని విదేశీ బలగాలను ఉపసంహరింప చేయాలని కాంగోలో వ్యవహార కలాపాలు చూస్తున్న నాము మాత్రపు భద్రతా సంఘాన్ని యిక నాటిని విధించమని సోవియట్ ప్రభుత్వం కోరింది.

అంతర్జాతీయ నేరంగా పరిగణించబడుతున్న లుముంబా హత్యకు కారణభూతుడుగా పేర్కొనబడ్డ డాగ్ హామర్షెల్డును భద్రతామండలి ప్రధాన కార్యదర్శి పదవినుంచి తొలగించవలసిందని నిన్న రష్యా ప్రభుత్వం ప్రకటించింది.

సోవియట్ ప్రభుత్వం చేసిన ప్రకటనలో హామర్షెల్డు కాంగో రాజకీయ నాయకులను ద్వేషించేవారికి ప్రోత్సాహాన్నిచ్చే ఆర్గనైజర్‌గా వర్ణించబడ్డాడు.

ప్రధానిహత్యకు దారితీసిన బెల్జియం దేశ చర్యలను ఖండించ వలసిందని అమెరికాను సోవియట్ ప్రభుత్వం తన ప్రకటనలో అభ్యర్థించింది.

స్వాతంత్ర్యాన్ని కాంక్షించే అన్ని దేశాలు కాంగో రిపబ్లిక్‌లో ఆదర్శపూరితంగా నాయకత్వాన నెలకొల్పబడిన ధర్మ భద్రమైన ప్రభుత్వాన్ని పరిరక్షించేందుకు పూనుకోవలసిందని సోవియట్ ప్రభుత్వం ఒకవిజ్ఞప్తి చేసింది. దీనిని ఒక పవిత్రమైన కర్తవ్య కార్యంగా గుర్తించి సాయపడవలసిందని సోవియట్ ప్రభుత్వం దానిలో కోరింది. ఇంకా యిలా పేర్కొన్నది.

కాంగోలో ధర్మబద్ధమైనదిగా పేర్కొనబడుతున్న గిజెంగా ప్రభుత్వానికి కాంగో ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు స్నేహపూర్వకంగా అందచేయవలసిందని విజ్ఞప్తిలో వివరించ బడింది

## కాశ్మీరు భూభాగాల ఆక్రమణ

పాకిస్తాన్‌కుగాని, చైనాకుగాని ఎట్టి హక్కు లేదని

కాశ్మీర్ ప్రధాని ప్రకటన

జమ్మూ, ఫిబ్రవరి 15

జమ్మూ-కాశ్మీర్‌లో ఏ భాగాలనైనా ఆక్రమించడానికి నైతికముగా కాని లేక చట్టబద్ధముగా కాని పాకిస్తాన్‌కు, చైనాకు ఎట్టి అధికారము లేదని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహ్మద్ జమ్మూ-కాశ్మీర్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రకటించారు.

కాశ్మీర్ ఉభయ శాసనసభల సమావేశాన్ని ప్రారంభిస్తూ సర్దార్ రియాసత్ చేసిన ప్రసంగముపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ దురాక్రమణ దారుల వెడలగొట్టడానికి మనము తగినంత బలాన్నికలిగి ఉన్నామని ఈ దురాక్రమణను శాంతియుతముగానే పరిష్కరింప దలుస్తున్నామని తెలిపారు.

## అగ్గిపెట్టెల సహకార ఉత్పత్తి సంస్థ

కార్యవర్గం ఎన్నికలు

హైదరాబాద్, ఫిబ్ర 15

అఖిల హైదరాబాద్ అగ్గిపెట్టెల సహకార ఉత్పత్తి సంస్థ ఉద్యోగుల సంఘ కార్యవర్గానికి యీ నెల 12న యీ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికయినారు:

అధ్యక్షు, ఉపాధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి, శ్రీ గండయ్య కార్యదర్శులు: శ్రీ ఎస్. యెల్లయ్య, శ్రీ ఎస్. సాలెహా, శ్రీ యెర్రయ్య. కోశాధికారి సయ్యద్ యూసుఫ్ ప్రభృతులు. శ్రీయుతులు బాల్‌రెడ్డి, ఇస్మాయిల్, అబ్దుల్లా, వెంకటస్వామి, అబ్దుల్ రహమాన్ సభ్యులుగా ఎన్నికైనారు.

రాష్ట్ర చర్మ పరిశ్రమ కార్మికుల సంఘ కార్యదర్శి అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి.

## కాంగో సమస్యా పరిష్కారం

పార్లమెంటును సమావేశపరచడంద్వారా జరుగాలని

గిజెంగా ప్రకటన

ప్యారిస్, ఫిబ్రవరి 15

కాంగోలో యేర్పడిన అవాంఛనీయ పరిస్థితులను పరిష్కరించుటకు భద్రతా మండలి తీసుకొనే చర్యలకు తన ప్రభుత్వం వెంటనే అవరోధాలు కల్పించలేదని స్టేన్లివిల్లిలోని లుముంబా ప్రభుత్వ ప్రముఖుడు అంతోనీ గిజెంగా వెల్లడించాడని స్థానిక స్వతంత్ర పత్రిక "లెమాండే"కు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

భద్రతామండలినుంచి ఆమోదయోగ్యమైన ఒడంబడిక అనేది ఒకటంటూ వస్తే యిటీవల కాఫ్లాంకాలో జరిగిన ఆఫ్రికన్ రాజ్యాల సమావేశములో తీసుకొన్న సంహస్య నిర్ణయాన్ననుసరించి స్వతంత్ర చర్యను తాను తీసుకోగలనని గిజాంగా తన సందేశంలో పేర్కొన్నారు.

ఆఫ్రికన్లు కాసబ్లాంకాలో తీసుకొన్న రహస్య నిర్ణయాన్ని ఆసియా ఆఫ్రికా దేశాలకు చెందిన ప్రభుత్వాలకు నివేదించబడిందని ఆయన వివరించారు

లెమాండే పత్రిక అందచేస్తున్న వార్త దృష్ట్యా స్టేన్లివిల్లి ప్రభుత్వం న్యాయబద్ధంగా వ్యవహరించడానికి అభిలషిస్తున్నదని కటాంగా అధ్యక్షులు సాయుధ బలాలు మొయిస్ తాంబె, జనరల్ మొబుటూ అధ్రువ సన్యాసం చేసి పార్లమెంటును సమావేశ పర్చాలని గిజాంగా కోరుతున్నట్లు ఆయన ప్రతిధి అన్నట్లు తెలుస్తున్నది లుముంబా ప్రభుత్వాన్ని రద్దుచేయటమో లేక దానిని యథాతథంగా వుంచటమో పార్లమెంటుచేసే నిర్ణయంపై ఆధారపడి ఉండటమోనని ఆయన చెప్పారు.

ప్రతిపక్షీయులు అధ్రువ సన్యాసం చేయాలని కోరుతున్న లుముంబా పక్షీయులు కూడ యేక కాలంలో ఆయుధాలను త్యజించడానికి సిద్ధపడినప్పుడే వీరు చెప్పే హేతువాదాన్ని నమ్మడానికి వీలుంటుందని లెమాండే పత్రిక అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

## ప్యారిస్‌లో బెల్జియం కార్యాలయంపై దాడి

ప్రదర్శకులు కిడికీ అద్దాల పగులగొట్టి రికార్డుల పారవేసిన వైనం

ప్యారిస్, ఫిబ్రవరి 15

కాంగో మాజీ ప్రధాని లుముంబా హత్యకు నిరసనగా ఇక్కడ ఉద్రిక్త ప్రజలు బెల్జియం దౌత్య కార్యాలయముపై రాళ్ళు వేశారు. ప్రదర్శకులు ఈ కార్యాలయపు కిడికీ అద్దాల విరగగొట్టారు. మరి కొందరు కార్యాలయము లోపలికి ఊరబడి ఫర్నిచర్‌ను విరగ గొట్టారు. కిడికీలనుండి రికార్డుల పారవేశారు.

## విజ్ఞాన వర్ధినీ పరిషత్తు

హైదరాబాద్, ఫిబ్రవరి 15

శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం ఎమ్. ఏ. గారి అధ్వర్యమున తేది 12-2-61 ఆదివారమునాటి సాయంత్రము 4గంటలకు శ్రీమాన్ చెలమచెర్ల రంగాచార్యులవారి భవనమునందు విజ్ఞాన వర్ధినీ పరిషత్తు సభ్యుల సమావేశము జరుపబడినది. కార్యదర్శిగారు శిరోమణి కేశవపంతుల నరసింహశాస్త్రి గారు ఇప్పటివరకు జరుపబడిన వివిధ కార్యక్రమముల విశద పరచిరి. తేది 12-2-61 వరకు వారి ఆదాయ వ్యయ పట్టిక అంగీకరింపబడినది. భారతీయ విజ్ఞానమునకు అందును అర్ష విజ్ఞానమునకు సంబంధించిన గ్రంథములను ప్రకటించవలెననియు విజ్ఞానదాయకములగు బహిరంగోపన్యాసములనేర్పాటు చేయవలెననియు తీర్మానించబడినది. పిమ్మట ఈ క్రింది క్రొత్త కార్యనిర్వాహక వర్గ మెన్నుకొనబడినది:

అధ్యక్షులు శిరోమణి చెలమచెర్ల రంగాచార్యులుగారు, కార్యదర్శి శిరోమణి కె.నటరాజశర్మగారు, సభ్యులు: ప్రాఖండవల్లి లక్ష్మీరంజనంగారు ఎం ఏ.శ్రీగరికపాటిలక్ష్మీకాంతశాస్త్రిగారు ఎమ్. ఏ శిరోమణి కేశవపంతుల నరసింహశాస్త్రిగారు, ఉ. శా. ప్రవీణ పెరవలి లింగయ్యశాస్త్రిగారు, పండిత అదిరాజు వీరభద్రరావుగారు.

## రెప్పపాటులో చదివి సమాచారాన్ని రికార్డు చేసే కొత్తపఠనయంత్రం

వాషింగ్టన్, ఫిబ్రవరి 15

చదువుతూ, చదివిన దాన్ని వ్యాపారభాషలోకి అనువదిస్తూ చేపు మీద సమాచారాన్నంతా సమకూర్చే ఒక ఎలక్ట్రానిక్ పఠన యంత్రాన్ని అమెరికాలో తయారు చేస్తున్నారు.

అధునికంగా సవరించబడి, ప్రత్యేక కంప్యూటరుతో అమర్చబడిన ఈయంత్రము సెకండుకు 2 1/2 పంక్తుల చొప్పున ఇతర భాషలను ఇంగ్లీషులోకి అనువదిస్తుంది.

ఈ యంత్రాన్ని సిఫమ్ (మేసచుసెట్సు)లోని ఫారింగ్టన్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీవారి బ్యాస్థాయిలో ఉత్పత్తి చేస్తున్నది. 1961 జనవరి 8వ తేదీన ఇక్కడ దీన్ని ప్రదర్శించారు. ప్రపంచములో ప్రప్రథమ పఠన యంత్రము అని దీన్ని వర్ణించారు.

ఇంతకుముందు అనేక లెక్కల యంత్రాలు క్రెడిట్ కార్డులు, బ్యాంకు చెక్కుల మీద అంకెలను మాత్రము చదవగలిగినవేగాని దీని మాదిరిగా వ్రాసిన మాటల్ని చదవటము జరగలేదు. ఈ కొత్త యంత్రము మొత్తము పుటలోని విషయాన్నంతా చదువుతుంది. అర్థము చేసుకొంటుంది. ఈ ఆయంత్రానికి ఫారింగ్టన్ న్యూమరోస్కోపిక్ ఆప్టికల్ స్కానర్ అని పేరు-పెట్టారు.

ఆరు పెద్ద ఇన్స్యూరెన్సు సంస్థలు పాలసీదార్లు డబ్బుతోపాటు పంపిన ప్రీమియం కాకా నోటీసులు చదవటానికని ఈ యంత్రానికి ఆర్డరు పంపినవి. ఈ యంత్రము ఒక్కొక్క దాని ఖరీదు 1,23,000 డాలర్లు అవుతుంది. ఇది ఎనిమిది రోజుల్లో 15 లక్షల నోటీసులు చదవగలదు. ఈ పనిని మనుష్యులు చేయాలంటే ఎంతో మంది గుమాస్తాలు, అకౌంటెంట్లు నెలల తరబడి పనిచేయవలసి వచ్చేది.

ఈ ఆధునిక యంత్రములో - అక్షరాలు, అంకెలు, పంక్చువేషన్ గుర్తులు మొత్తము సెకండుకు 840 కాలెక్టర్లు ఏర్పాటు చేయటము జరిగిందని ఈ కంపెనీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇది కాగితము చేపుమీద కాక, మాగ్నెటిక్ చేపుమీద రికార్డుచేస్తుంది

## ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమీషన్

డిపార్టుమెంటల్ పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15

డిప్యూటీ ఇనస్పెక్టర్ల పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నంబర్లు క్రింద నీయబడినవి.

ప్రథమ పత్రములో ఉత్తీర్ణులైన వారు 7020 24 25 27 7137 38 7283 86 87 88 89 92 7346 49 50 53 7453 54 55ఎ 60 64 67 69 70 7852 55 57 8243 48 49 50 51 53 54 8423ఎ 25 26 27 29 30 8628 29 30 8704 07 08 09 10ఎ 97 99 8800 8957 58 59 60 62 9178.

ద్వితీయ పత్రములో ఉత్తీర్ణులైన వారు: 7020 22 23 7138 7290 92 7350 52 55 7453 55ఎ 57 64 69 70 80 7852 54 55 57ఎ 7912 8243 45 49 54 61 62 8423 27 29 30 45 8706 98 99.

తృతీయ పత్రములో ఉత్తీర్ణులైన వారు: 7453 80 86 7852 57 57ఎ 7912 46 8243 61 64 8424 45 49 50 8976 9178

క్రింది అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించ బడును.

7026ఎ 32ఎ 7284 92ఎ 7462 66 81 7911ఎ 8250ఎ 8635 8705ఎ 09ఎ 10.

ఆంధ్ర సబార్డినేట్ మెజిస్టీరియల్ సర్వీస్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారు: 7300 8260 8715ఎ.

## దక్షిణ భారతంలో కొత్త రైలుమార్గాలు

మూడవ ప్రణాళికా కాలంలో

మంజూరు అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ జగజీవనరాం యీ వాళ్ళ లోకసభలో ప్రసంగ సందర్భముగా, మూడవ ప్రణాళికా కాలములో కొత్తరైలు మార్గాలకోసము, ముఖ్యముగా దక్షిణ భారతములో ఎక్కువ కేటాయింపులు జరిగే అవకాశాలున్నాయని సూచించారు.

తమ బడ్జెటు ప్రసంగములో మూడో ప్రణాళికలో రైల్వేల అభివృద్ధి విషయము ప్రస్తావిస్తూ కొత్త రైలు మార్గాలకి తాత్కాలికముగా రు 120 కోట్లు కేటాయించడము జరిగిందని ఇంగవల్ల సుమారు 1160 మైళ్ళు రైలు దారి ఏర్పడుతుందని తెలియజేశారు. ఇందులో 200 మైళ్లు కొత్తపరిశ్రమలకు బొగ్గుగనులకూ అవసరాలు తీరుస్తుంది. మరో 5 మైళ్ళు తూర్పు ప్రాంతములో ఏర్పడే హాల్దియా రేవుకి ఉపకరిస్తుంది. తకిగి

## భూసంస్కరణల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూముల గరిష్ఠ పరిమితి బిల్లు (1960)నకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. ఈ బిల్లుప్రకారం రు. 5400 ఆదాయం వచ్చే భూమి గరిష్ఠ పరిమితిగా నిర్ణయించబడింది.

## చక్కని సూచనలకుగాను రు. 12 వేల ప్రదానాలు

రైల్వే జీతగాళ్ళ కృషికి గుర్తింపుగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

రైల్వేల అభివృద్ధికిగాను ఉపయోగకరమైన చక్కని సూచనలు చేసిన అనేకమంది రైల్వే జీతగాళ్ళకు 1959-60లో మొత్తము రు. 12 వేల వరకూ పారితోషికాలు ఇవ్వడము జరిగిందని రైల్వేలమంత్రి శ్రీ జగజీవనరాం తమ బడ్జెటు ప్రసంగములో యీవాళ వెల్లడించారు.

వారి వారి విధులు నిర్వర్తించే సందర్భములో చక్కని శక్తి సామర్థ్యాలు ప్రదర్శించి నందుకుగాను రైల్వే ఉద్యోగులకు నగదు రూపంగా గానీ మరో రూపములోగానీ వ్యక్తిగతముగా కానీ, సమష్టిగాగానీ పారితోషికాలు ఇవ్వడము జరిగిందని ఆయన చెప్పారు. రైల్వే అవరణలలో చక్కని ప్రతిభ చూపించడం, లోడింగు విషయములో శ్రద్ధ, కాష్ఠాగారాలలో ఉత్పత్తి సామర్థ్యం, రైల్వే ప్రమాదాలు జరగకుండా నివారించడంవల్ల అప్రమత్తత రైల్వేస్టేషన్లు పరిశుభ్రముగా ఉంచే విషయములో జాగరూకతలు-ఇత్యాది విషయాలకు ఇలా ప్రదానాలు జరిగాయి.

ఈ ప్రదానాలు నగదుగానే కాక, ప్రయాణపు పాస్సులలో అదనముగా ఇవ్వడము : తళాలూ మొదలైన అనేక రీతులుగా ఉన్నాయన్నారు రైల్వే పనిహారి సంక్షేమ విషయంలో మంచి శ్రద్ధ చూపినవారికికూడా ఇటువంటి పారితోషికము ఇచ్చారన్నారు.

## జనాభా లెక్కల సేకరణ

శాంతియుతంగా సాగుతోందని వార్తలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 15

జనాభాలెక్కల సేకరణ కార్యక్రమం ఇంతవరకూ శాంతియుతంగా సాగిపోతోందని అస్సాం, పంజాబులతో సహా వివిధ రాష్ట్రాలనుంచి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

ఈ నెల 10వ తేదీన యీ కార్యక్రమం ప్రారంభమయినది లగాయతు దేశంలో వివిధ ప్రాంతాలతో యింతవరకూ దాదాపు 25 శాతం జనాభాను లెక్కించారు. మార్చి 1వ తేదీన యీ కార్యక్రమం పూర్తవుతుంది. మార్చి 1నుంచి 5 వరకూ జనాభాలెక్కలలో సవరింపులు జరుగుతాయి.

ప్రశ్నలు అందరికీ అర్థవుతున్నాయనీ, వాటికి సమాధానాలు త్వరితగానే ఇవ్వగలుగుతున్నారని చాలా మంది గణకులు తెలియజేశారు.

మతం, మాతృభాష, వివాహితుడా, అవివాహితుడా, జన్మస్థానం, విద్యార్హత జీవనోపాధి, వసతి సమూనా, పైజులు వీటికి సంబంధించిన 18 ప్రశ్నలకు జవాబుగా ప్రజల వద్దనుంచి సమాచారం సేకరిస్తున్నారు.

## కాంగో ప్రధాని హత్యకు హోటల్ కార్మికుల నిరసన

మధుర, ఫిబ్ర 15

కాంగో తొలి ప్రధాని పాట్రిస్ లుముంబా హత్యపట్ల నిరసనను తెలుపుతూ స్థానిక హోటల్ కార్మికులు గత రాత్రి ఒక ఊరేగింపు ప్రదర్శన జరిపారు. ఈ ఊరేగింపు శాంతియుతంగా అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షాన నిర్వహించబడింది. దీనిలో వున్న కార్మికులు నల్లజండాలు చేతపుచ్చుకొని నినాదాలు యివ్వకుండా మఖ్య వీధులలో తిరిగారు.

---

నది ప్రధానముగా రైల్వేల నిర్వహణకుగాను వసికి వస్తుంది.

తాత్కాలికము జరిగిన యీ కేటాయింపు విషయము ప్రణాళికా సంఘముతో సంప్రదిస్తున్నామనికూడా శ్రీ జగజీవనరాం చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:- "కొన్ని ప్రాంతాలలో ముఖ్యముగా దక్షిణ ప్రాంతములో రాజకీయ, సాంఘిక, ఆర్థిక అభివృద్ధికోసము కొత్త రైలుమార్గాలు వేయడానికి మరికొంత సొమ్ము కేటాయించే అవకాశము ఉంటుందని ఆశిస్తున్నాను."

## రైల్వే బడ్జెటు

(మొదటిపేజి తరువాయి)

మీద వచ్చేది రు. 8-83 నయాపైసలు మాత్రమే. తక్కువ రవాణా రేట్లు ఉన్న సరుకు రవాణా పరిమాణం క్రమముగా పెరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. చేయవలసిన మార్పులను గురించి ఆలోచించేటప్పుడు ఈ విషయాన్నికూడా ముఖ్యంగా దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. శ్రీ కె. సి. నియోగి అధ్యక్షతన నియమించబడిన రవాణా విధానం, సమన్వయ సంఘం యీ విషయమై తొలి నివేదికను సమర్పించింది

### రవాణా

రవాణావిషయంలో జరిగినకృషిని గురించి ప్రస్తావిస్తూ, నడుస్తున్న సంవత్సరంలో 1959-60లో కన్నా 17 మిలియను టన్నులు అధికంగా సరుకు రవాణా అవుతుందని బడ్జెటులో అంచనా వేయడం జరిగిందనీ కాని ప్రస్తుతపు అంచనా ప్రకారం సరుకు రవాణాలో పెరుగుదల 11 మిలియను టన్నులు మాత్రమే ఉంటుందనీ, కేంద్ర ప్రభుత్వోద్యోగులు కొందరు సమ్మె జరపడంవల్ల, సుమారు 8 మిలియన్ టన్నుల సరుకు రవాణా తగ్గిపోయిందనీ, అదీకాక పంజాబ్ రాజస్థాన్ వంటి అనేక ప్రాంతాలలో విపరీతంగా వరదలువచ్చి రైలుమార్గాలకు గండ్లు పడ్డాయనీ, ప్రణాళికకు సంబంధించిన సరుకులరవాణా స్వరూప స్వభావాలలో కూడా మార్పువచ్చిందనీ యీ అన్ని కారణాలవల్ల రవాణా అయిన సరుకు పరిమాణం అనుకున్న ప్రమాణాన్ని అందుకోలేక పోయిందనీ రైల్వేలమంత్రి వివరించారు. అయితే జరుగుతున్న సంవత్సరంలో రవాణా పరిమాణం మొదట అనుకున్న దానికంటే టన్ను మైలుల దృష్ట్యా చూస్తే దాదాపు ఆరు శాతం అధికంగా ఉందనీ, రైల్వేలు నిర్వహించిన రవాణా పరిమాణాన్ని నిజానికి టన్నుల దృష్ట్యాకాక టన్ను మైలుల దృష్ట్యానే చూడవలసి ఉంటుందనీ మంత్రి వివరించారు.

గుడ్సులళ్ళలోకి సగటున రోజువారీగా ఎక్కించే సరుకు పరిమాణము క్రమంగా పెరుగుతూవచ్చింది బ్రాడ్‌గేజిలో 1958-59లో కన్నా 1959-60లో గుడ్సులళ్ళలోకి బొగ్గు ఎక్కింపు 2.85 శాతం అధికం అయింది బొగ్గు రవాణా పెంచడానికి ప్రత్యేకచర్యలు తీసుకోడం మూలముగా 1960 సెప్టెంబరు మధ్యకాలంలో బెంగాల్ బీహార్ బొగ్గుగనులవద్ద గుడ్సులళ్ళలోకి ఎక్కించిన మొత్తం బొగ్గు పరిమాణం మామూలు కన్నా మరో 9.3 శాతం పెరిగింది. నిర్వహణ సామర్థ్యం విషయములో నేమి, రైలుపెట్టెలు, వాగన్లు మొదలయిన వాటిని వినియోగించుకొనడం విషయంలోనేమి, భారత రైల్వేలు ప్రపంచంలోని ఇతరపెద్ద రైల్వే వ్యవస్థలకు ఎంతమాత్రం తీసిపోవని తేలినట్లు మంత్రి చెప్పారు.

ప్రయాణీకుల రవాణా 25 శాతం పెరుగుతుందని అంచనా. ద్వితీయ ప్రణాళికలో లక్షించిన 15 శాతము కంటే కూడా ఇది అధికం. రవాణా చేసేసరుకు పరిమాణం లక్ష్యంగా నిర్ణయించిన 162 మిలియన్ల టన్నులకన్నా 8 మిలియన్ టన్నులు తగ్గినా టన్ను మైలుల సంఖ్యమాత్రం ద్వితీయ ప్రణాళిక ప్రారంభంలో 84 వేల మిలియన్లనుంచి ద్వితీయ ప్రణాళిక అంతంవాటికి 54 వేల మిలియన్లకు పెరుగుతుంది వాగన్ల మొత్తం పరిమాణం విషయంలో 29 శాతం, రైలు ఇంజన్లు చేసినపని విషయంలో 26 శాతంఅభివృద్ధిని సాధించినంతమాత్రం చేతనే ఈ సుమారు 50 శాతం పెరుగుదల కన్పించింది. రైల్వేల క్రింద కేటాయించిన మొత్తంసొమ్ములో 76 శాతాన్ని మొదటి నాలుగేళ్ళలో వెచ్చించడంజరిగింది. జరుగుతున్న సంవత్సరంలో మిగిలినదానిని ఇంచుమించు పూర్తిగా వినియోగించడము జరుగుతుంది. విదేశీద్రవ్యపు ఖర్చు క్రింద మొదట రు. 425 కోట్లు కేటాయించగా ఇప్పుడు ఈ ఖర్చు రు 392 కోట్లకు పరిమితంచేయడం జరుగుతుంది ప్రణాళికకు రైల్వేలద్వారా లభించే మొత్తం సహాయం సుమారు రు. 48 కోట్లు.

మొత్తం 80 మైళ్ళనిడివిగల కొత్త రైలుమార్గాలను వేయాలనే లక్ష్యం పూర్తవుతుంది మరో 50 మైళ్ళ పొడవున పని జరుగుతూ ఉంటుంది. ఉక్కు కార్ఖానాలకు బొగ్గు గనులకు తోడ్పడేందుకు అనేకకొత్తయార్డులను ప్రారంభించడం జరిగింది

### వైద్యుతీకరణం

వైద్యుతీకరణకు నిర్ణయించిన 1400 మైళ్ళలోనూ సుమారు మండలములో బొగ్గుగనులు ఉక్కుకార్ఖానాల మధ్య సుమారు 5 వందల మైళ్ళ నిడివిగల రైలుమార్గాలను ద్వితీయ ప్రణాళిక అంతంలోగా వైద్యుతీకరించడంజరుగుతుంది. రాజరసాన్-ధన్‌బాద్ పోస్, అసాన్‌సోల్-గోమోల మధ్య రైలుమార్గాలను ఇదివరకే వైద్యుతీకరించడం జరిగింది. దుర్గాపూర్-అసాన్సోల్, గోమో-గయ, అసాన్సోల్-సిరి-కాశానగర్-రూర్కెలా సెక్షన్‌లు దశలవారీగా 1961 జూన్‌లోగా పని ప్రారంభిస్తాయి. గయ-మొగల్సరాయ్. కాశానగర్-ఖరగ్‌పూర్ సెక్షన్‌లపై వైద్యుతీకరణ కార్యక్రమం సాగుతోంది మద్రాసు-తాంబరం-విల్లుపురం సెక్షన్‌పై 25కిలోవోల్టుల ఏసి పద్ధతిపైన విద్యుతీకరణ సాగించాలని ఇటీవల నిర్ణయం జరిగినందున యీ కార్యక్రమాన్ని ఇక త్వరిత పరచడం జరుగుతుంది.

గంగా, గండక్‌లపై వంతెనలు తయారైనాయి. బ్రహ్మపుత్రానదిపై వంతెన నిర్మాణం 1962 లో పూర్తి కాగలదని ఆశిస్తున్నారు.

గడివాడ-భీమవరం, విజయవాడ-మచిలీపట్నం మీటరుగేజి మార్గాలను బ్రాడ్‌గేజిలోకిమార్చడం గుంటూరు, తాడేపల్లి మధ్య 16 మైళ్ళ పొడవున బ్రాడ్‌గేజి రైలుమార్గం వెయ్యడం పనిచురుకుగా సాగుతోంది.

విశాఖపట్టణం రేవుగుండా జపానుకు ఇనుము ఖనిజాన్ని ఎగుమతి చేయడానికి బిమ్లాగఢ్-కింబురు, సంబల్పూర్-టిటిలాగఢ్, బైలడిల్లా-కొత్త వలస రైలుమార్గాలు అత్యవసరం, ఈ మూడు కొత్త రైలు మార్గాలు ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. బైలడిల్లా-కొత్తవలస రైలుమార్గము నిడివి 809 మైళ్ళు. నిజానికి ఇది తృతీయ ప్రణాళిక కార్యక్రమమే అయినా దీనిని ముందుగానే చేపట్టడం అయింది. స్వల్పకాలములో యీ రైలుమార్గాల నిర్మాణాన్ని పూర్తి చేయవలసి ఉంది పని జరూరుగా సాగించవలసి ఉన్నందున అంతేకాక ఇది సాంకేతికంగా చాలా క్లిష్టమైన పని గనుకనూ, ఒక జనరలు మానేజరు ఆధ్వర్యములో ఇందుకు ఒక ప్రత్యేక నిర్వహణ సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది

అదనముగా 2,100 రైలింజనులు, సుమారు మరో 8,500 రైలుపెట్టెలు, దాదాపు మరో 1,00,000 వాగన్‌లు సమకూర్చుకోవడం జరిగింది. ప్రణాళికా లక్ష్యం కంటే వాగన్‌ల సంఖ్య సుమారు 8,000 తక్కువగాఉంటుంది ఇందువల్ల రవాణాకు మాత్రం అంతరాయం కలగకుండా తగుజాగ్రత్తలు తీసుకోబడతాయి.

### తృతీయ ప్రణాళిక

తృతీయ ప్రణాళికలో రైల్వేలకు 1,255 కోట్లు తాత్కాలికంగా కేటాయించారు. ఇందులో సామగ్రి నిల్వలకు కేటాయించిన మొత్తం రు. 85 కోట్లు. రవాణా పరిమాణం 154మిలియన్‌ల టన్నుల నుంచి 295 మిలియన్‌ల టన్నులకు పెరుగుతుందనే అంచనాపై యీ కేటాయింపు జరిగింది. అయితే ప్రస్తుతం పరిశీలనలో ఉన్న కొన్ని ప్రాజెక్టులు ఇందులో చేరలేదు.

రవాణాలక్ష్యాలమార్పుదల, కొన్ని ప్రాజెక్టుల చేర్పుదలకు అనుగుణంగా కేటాయింపును పెంచే విషయాన్ని ప్లానింగు కమిషను పరిశీలిస్తోంది.

54,000 మిలియను టన్ను మైళ్ళ నుండి 98,000 మిలియను టన్ను మైళ్ళకు అంటే 89,000 మిలియను టన్ను మైళ్ళ సాలుసరి రవాణాపెరుగుదలను రైల్వేలు సాధించాలని నిర్దేశించడం జరిగింది. ఇది ద్వితీయ ప్రణాళికలో సాధించిన పెరుగుదల కంటే రెట్టింపు పై చిల్కు. ఈపని నిమిత్తం తాత్కాలికంగా కేటాయించిన సొమ్ము మొత్తం 1 255 కోట్లు. ద్వితీయ ప్రణాళికలో జరిగిన కేటాయింపు 1,121.5 కోట్లు. తృతీయ ప్రణాళికా కార్యక్రమాల నిర్వహణ ఫలితముగా 1,700 రైలింజన్లు, 7,600 రైలు పెట్టెలు, 11,000 వాగన్లు అదనముగానమకూరుతాయి. సుమారు 1600 మైళ్ళ నిడివిగల జమిలి రైలు మార్గాలను వేయడము జరుగుతుంది. రైల్వే యార్డులను పునర్నిర్మించడం కొత్త క్రాసింగు స్టేషన్లు ఏర్పాటు చేయడం, అదనపు మళ్లింపు మార్గాలను ఏర్పాటుచేయడం. కేంద్రీకృతమయిన రవాణా కంట్రోలును వెలకొల్పడం జరుగుతుంది.

తృతీయ ప్రణాళికా కాలంలో మొత్తం 1,100 మైళ్ళ నిడివిగల రైలు మార్గాలను వైద్యుతీకరించడం జరుగుతుంది. ద్వితీయప్రణాళికలోని వైద్యుతీకరణ కార్యక్రమంలో పూర్తికాకుండా మిగిలివున్న భాగాలకు తృతీయ ప్రణాళికలో ప్రాధాన్యం ఇస్తారు.

ఇక కొత్త రైలుమార్గాల నిర్మాణానికి ప్లానింగు కమిషను ప్రస్తుతం రు. 120 కోట్లు కేటాయించింది. దీనితో సుమారు 1,160 మైళ్ళ నిడివిగల రైలుమార్గాలు నిర్మించ వచ్చును. ఇవి ముఖ్యముగా రైల్వేలకు సంబంధించిన కొన్ని నిర్వహణావసరాలు తీర్చడానికి పరిశ్రమలను ఖనిజ సంపదలను అభివృద్ధి పరచడానికి తోడ్పడేవిగా ఉంటాయి. ఇందులో కొత్త బొగ్గుగనుల అభివృద్ధికోసం 200 మైళ్ళ పొడవునా, హాల్దియావద్ద కట్టే రేవుకు సుమారు 5 మైళ్ళపొడవునా కొత్త రైలుమార్గాలు వేయడం అంతర్భాగం.

## రాకపోకలు

లఘు పరిశ్రమలు, ఎక్సైజు శాఖల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ఫిబ్రవరి 17 న సాయంత్రం బయలుదేరి విజయవాడ వెళ్ళుతారు. రాజమండ్రి, సామర్లకోట, గొల్లప్రోలుల్లో పర్యటించి, ఫిబ్రవరి 20 న మధ్యాహ్నం హైదరాబాదు వస్తారు.

## బ్రిటన్ సైనిక ఖర్చుకై 165 క్లోట పౌండ్ల కేటాయింపు

శ్వేతపత్రంలో వెల్లడి

లండన్, ఫిబ్రవరి 15

రష్యాకూటమి అత్యధికబలాన్ని దృష్టిలో నుంచుకొని 1961-62 లో 1,655,600,000 పౌండ్లను రక్షణకై వెచ్చించుటకు ఆంగ్లప్రభుత్వం నిర్ణయించినట్లు నిన్ననిచట విడుదలచేయబడిన శ్వేతపత్రంలో పేర్కొనబడినది. గతసంవత్సరము యిదేపద్దుక్రింద 1,629,830,000 పౌండ్లు ప్రత్యేకించబడియుండెను.

గత సంవత్సరమునకన్న 39 మిలియన్ పౌండ్లు అధికంగా వెచ్చింపబడు యీ బడ్జెట్‌లో కెన్యా, మలయాలో సైనిక కేంద్రాలను వెలకొల్పుటకు వీలుకలిగించబడినట్లు శ్వేతపత్రంలోయుంది. 88,000 రాయల్ నేవీ సైన్యమును, 165,000 నుండి 180,000 వరకు సైనికులను, 185,000 సైనికులను నిర్వహించుటకు ప్రభుత్వం తలపెట్టిందట పై మొత్తంలో అడ్మిరాలిటీకొరకు 418,200,000 పౌండ్లు; యుద్ధకార్యాలయమునకు 566,900,000 పౌండ్లు, విమానమంత్రిత్వమునకు 526,670,000 పౌండ్లు, విమానయాన మంత్రిత్వమునకు 190,200,000 పౌండ్లు, రక్షణమంత్రిత్వమునకు 18,680,000 పౌండ్లు ప్రత్యేకించబడినట్లు శ్వేతపత్రంలోఉంది.

ఆంగ్లదేశము